بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 37

వార్షిక చందా
**300/-రూ॥**

# వార పత్రిక బదర్ ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

17 నవంబర్ 2016, 16 సఫర్ 1438 హి.ఖ, 17 నభువ్వత్ 1395, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**దైవ అవతారుల పట్ల నిర్లక్ష్యము వహించు విషయం పట్టుబడకుండా ఉండునది కాదు. ఈ పాపమునకు మూల కారణం నా ధిక్కారము కాదు, ఎవరి ఘనతను కీర్తింపజేయుటకు నేను అవతరించినానో అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ధిక్కారముగా భావించడం వలన పాపముగా లెక్కించబడును. నన్ను స్వీకరించని వ్యక్తి వాస్తవానికి నన్ను కాకుండా నా అవతరణను గూర్చి భవిష్యవాణి చేసిన వారి సల్లల్లాహు అలైహి వలసలంను తిరస్కరించిన వాడగును.**

**(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

నన్ను విశ్వసించని ఏ వ్యక్తి కూడ, అతడు ఏ ప్రాంతానికి చెందిన వాడైనను, అతనికి నా అవతరణ గూర్చి, నా నామము గూర్చి తెలియకున్నను అతడు అవిశ్వాసుడని, అతడు నరకంలో పడవేయబడునని నేను నా పుస్తకములో వ్రాసినట్లు నాపై నింద మోపుచు డాక్టర్ అబ్దుల్ హకీం ఖాన్ మసీహ్ దజ్జాల్ అనే తన సంచికలో ఒక కథనాన్ని ప్రచురించడం జరిగినది. వాస్తవానికి నేను నా ఏ పుస్తకములో, ఏ ప్రకటణలో అలా వ్రాయలేదు, ప్రకటించ లేదు. కేవలం అబ్దుల్ హకీం ఖాన్ నాపై నింద మోపుటకే ఇలా ప్రచురించడం జరిగినది. ఒకవేళ నేను అలా ఎక్కడైన వ్రాసినచో దానిని ప్రజల ముందుకు తీసుకరావలెను. అతడు కేవలం నన్ను అపఖ్యాతికి గురి చేయుటకే అలవాటు ప్రకారం తన తెలివి తేటలను ఇచట ప్రదర్శించాడనే విషయమును మీరందరు గుర్తించాలి. ఒక మూర్ఖుడు కూడ ఇలాంటి విషయమును స్వీకరించుటకు అంగీకరించడు. ఒక వ్యక్తికి ఆ కాలపు అవతారుని గూర్చి తెలియనప్పుడు అతడు ఎలా ప్రశ్నించబడును?. ఆవును. నేను మసీహ్ మౌవూద్‌గా అవతరించ బడినందున, అల్లాహ్ తాలా నా సత్య నిదర్శనములను తన మహిమల ద్వారా బహిర్గతము చేసినందున, అల్లాహ్ తాలా దృష్టిలో నేను మసీహ్ మౌవూద్‌ను అని చిహ్నాముల ద్వారా నిర్ధారించ బడినందున, నా వాగ్దానమును గూర్చి తెలిసి కూడ ఎవరైతే నిర్లక్ష్యము వహించెదరో వారు ప్రశ్నించబడుదురని నేను తెల్పుచున్నాను. ఎందుకనగా దైవ అవతారుల పట్ల నిర్లక్ష్యము వహించు విషయం పట్టుబడకుండా ఉండునది కాదు. ఈ పాపమునకు మూల కారణం నా ధిక్కారము కాదు, ఎవరి ఘనతను కీర్తింపజేయుటకు నేను అవతరించినానో అనగా హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ధిక్కారముగా భావించడం వలన పాపముగా లెక్కించబడును. నన్ను స్వీకరించని వ్యక్తి వాస్తవానికి నన్ను కాకుండా నా అవతరణను గూర్చి భవిష్యవాణి చేసిన వారి(స)ని తిరస్కరించిన వాడగును.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించని వారి పట్ల కూడ నేను ఈ అభిమతమునే కల్గి యున్నాను. అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ గూర్చి, వారి సందేశం గూర్చి తెలిసిన వ్యక్తిపై దైవ దృష్టిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యత నిరూపితమైనది. అయిన కూడ అతడు అవిశ్వాసునిగా మరణించినచో అతడు సదా దహించి వేయు నరకంలో పడవేయబడును.

సత్య నిదర్శనం అందరిపై బహిర్గతమైనదా? లేదా? అన్నది కేవలం అల్లాహ్ తాలాకే తెలియును. కాని మానవులు వివిధ రకాల శక్తి సామర్థ్యములు కల్గి యున్నందున, వారి ఆలోచన విధానాలు భిన్నంగా ఉన్నందున సత్య నిదర్శం కూడ అందరికి ఒకే ఆంశంపై ప్రదర్శితం కాదని మన వివేకం చెబుతుంది. అందుకే విజ్ఞాన వంతులు దైవ నిదర్శనములను, ఆధారాలను మరియు ఇతర ధార్మిక ప్రత్యేకతలను సులువుగా అర్థం చేసుకోగలరు, సత్యమును త్వరగా గ్రహించగలరు. అలాంటి పరిస్థితులలో వారే దేవుని అవతారులను తిరస్కరించినచో అవిశ్వాసపు ప్రథమ స్థానంలో వారు నిలబెట్టబడుదురు. కాని అందుకు భిన్నంగా విజ్ఞానం, అవగాహన శక్తి లేని వారిపై అల్లాహ్ తాలా వారి శక్తి సామర్థ్యములకు, వారి వివేకమునకు అనుగుణంగా సత్య నిదర్శనం ప్రదర్శించినను వారు కూడ తిరస్కరించినచో అట్టివారు కూడ ప్రశ్నించబడి శిక్షించబడుదురు. కాని ప్రథమ స్థానంలో ఉన్న వారి కన్న తక్కువ స్థాయిలో వీరు శిక్షించబడుదురు. మొత్తమునకు ఒక్కొక్కరిని పేరు పేరున వారిపై ప్రదర్శితమైన సత్య నిదర్శనములను, వారి తిరస్కరించిన విషయములను గూర్చి అడిగి తెలుసుకోవలసిన అవసరము మనకు లేదు. ఈ పని కేవలం సర్వజ్ఞుడైన ఆ సర్వేశ్వరునిదే. కాని అల్లాహ్ దృష్టిలో ఎవరిపై నైతే సత్యనిదర్శనం ప్రదర్శించబడినదో, ఎవరైతే అవిశ్వాసులుగా ముద్రించబడినారో వారి నుండి తప్పక ప్రతీకారం తీర్చుకోబడును. ధర్మశాసనపు పునాది బాహ్యముగా ఉన్నందున మనము అవిశ్వాసులను విశ్వాసులమని ప్రకటించలేము. అదే విధముగా వారు ప్రతీకార చర్య నుండి బయటపడుదురని కూడ చెప్పలేము. తిరస్కరించు వారినే అవిశ్వాసులని పేర్కొందురు. ఎందుకనగా అవిశ్వాస పదము విశ్వాసునికి వ్యతిరేక పదము. అవిశ్వాసము రెండు రకాలు:

(1) ఒకవ్యక్తి ఇస్లాం ధర్మమును వ్యతిరేకించడం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దైవ ప్రవక్తగా స్వీకరించక పోవడం. (2) అతడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించకపోవడం, అతనిపై సత్య నిదర్శనం ప్రదర్శించ బడినప్పటికి అతడు అసత్యుడని నమ్మడం, వాస్తవానికి అతనిని విశ్వసించవలెనని, అతడు సత్యవంతుడనే విషయమును దైవం మరియు అతని ప్రవక్త ప్రోద్భల్యము చూపించడం జరిగినది. గత ప్రవక్తల గ్రంథములు కూడ ఈ విషయమును తెలిపినవి, ఈ విధముగా వారు దైవం మరియు అతని ప్రవక్త ప్రవచనాలను వ్యతిరేకించినందున వారు అవిశ్వాసులనబడుదురు. ఒకవేళ శ్రద్ధగా పరిశీలించినచో ఈ రెండు అవిశ్వాసాలు వాస్తవానికి ఒకే విధమైన అవిశ్వాసంలో ఏకమగును. ఎందుకనగా ఒక వ్యక్తి సత్యాన్ని గుర్తించిన కూడ దైవ మరియు దైవ ప్రవక్త ఆదేశాలను అంగీకరించనప్పుడు పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసుల చట్టము ప్రకారం అతడు దైవాన్ని, దైవ ప్రవక్తను కూడ విశ్వసించడనే అర్థం. కావున దైవం దృష్టిలో ఎవరిలోనైతే ప్రథమ, ద్వితీయ అవిశ్వాసపు ఆనవాళ్లు లభించునో వారు ప్రళయ కాలం నాడు తప్పక శిక్షించబడుదురనుటలో ఎలాంటి సంశయం లేదు. ఒకవేళ దేవుని దృష్టిలో ఎవరిపైనైతే సత్యనిదర్శనం ప్రదర్శించబడలేదో వారు కూడ వ్యతిరేకిస్తూ, తిరస్కరిస్తున్నచో ధర్మ శాస్త్రము ప్రకారం (దాని ఆధారం బాహ్యంపై ఉన్నందున) వారి నామము కూడ అవిశ్వాసులలోనే నిర్ధారించబడినది. అందుకే మేము కూడ ఆ ధర్మ శాస్త్రమును అనుసరించి వారిని అవిశ్వాసులనే పిలుస్తుంటాము. అయిన కూడ అతనిపై ఈ సూక్తి ప్రకారం దైవ దృష్టిలో ప్రతికారం తీర్చుకొనుటకు అర్హుడు కాడు. కాని అతడు మోక్షమును పొందునని మేము నిర్ధారించలేము. ఈ వ్యవహార మంతయు కేవలం అల్లాహ్ హస్తములోనే యున్నది. ఆ వ్యవహారములో మేము తల దూర్చలేము. నేను ఇంతకు ముందు తెలిపినట్లు వ్రాత పూర్వకమైన, విజ్ఞాన పూర్వకమైన సాక్ష్యాధారాలు చూపించినను, ఉన్నతమైన బోధనలను, దైవ నిదర్శనములను ప్రదర్శించినను అతని దృష్టిలో ఎవరిపై సత్య నిదర్శనం పూర్తి గావించబడలేదో ఈ వ్యవహారమంతయు అల్లాహ్ తాలాకే తెలియును. ఫలాన వ్యక్తిపై నిదర్శనం పూర్తి గావించబడలేదని మనము ఖచ్చితముగా పేర్కొనలేము. ఎవరి అంతర్గతము మాకు తెలియదు. అన్ని రకాల నిదర్శనములను ప్రదర్శింప జేయుటలో గల అంతర్యము కేవలం ప్రవక్తలందరు తమ సత్యతను ప్రజలపై బహిర్గతము చేయదలుచు కోవడమే. ఈ విషయంలో అల్లాహ్ తాలా కూడ వారికి సహకరించును. అందుకే నాపై సత్య నిదర్శనము ప్రదర్శించలేనందున నేను తిరస్కరిస్తున్నానని తెలుపుకొనే వ్యక్తులు వారి తిరస్కారమునకు తగిన సమాధానం వారే ఇచ్చుకోవలసి ఉంటుంది. అందుకు తగిన, సరైన కారణంను చూపుట కూడ అతని బాధ్యతయే అగును. లిఖిత పూర్వక, సంభాషణ పూర్వక ఆధారాలు చూపించినను, ఉన్నతమైన బోధనను పరిచయం చేసినను, దైవ నిదర్శనములను, ఇతర అనేక మార్గదర్శనములు తెలిపినను అతనిపై సత్యం ఎందుకు తెరువబడలేదు అనే విషయములో అతడే సమాధానం ఇచ్చును. సత్యం బహిర్గతము కాని ఒక వ్యక్తి ఇస్లాం గూర్చి తెలిసినను వ్యతిరేకించినచో అతనికి మోక్షము లభించునా? అనే వాదన పనికి రానిది. ఇలాంటి వాదనల వలన దేవుడిని కించపర్చిన వారమగుదుము. ఎందుకనగా ఏ శక్తివంతుడైన దైవం తన ప్రవక్తలను అవతరింప జేసేనో, అతని గౌరవంనకు ఈ విషయంలో భగం కల్గును. అంతేగాకా నేను నా శక్తిని ప్రదర్శించెదనని అల్లాహ్ తాలా వాగ్దానము చేసినప్పటికి అలా తన శక్తిని ప్రదర్శించక పోయినచో, తిరస్కరించు వారిపై సత్య నిదర్శనమును బహిర్గతము చేయనిచో, పైగా తిరస్కరించు వారు మోక్షమును పొందినచో తాను చేసిన వాగ్దానానికి వ్యతిరేకంగా నడుచుకున్నట్లగును. కాని మనము ఇస్లాం ధర్మము కొరకు అల్లాహ్ తాలా బహిర్గతము చేసిన నిదర్శనములను మరియు మనకు లిఖిత పూర్వకమైన, వివేక పూరితమైన ఆధారాలను తిలకించినప్పుడు ఇతర ధర్మములోని ఇస్లాం యొక్క సుగుణాలు మనపై తెరుచుకొనును. అంతేగాకా దైవ దర్శనం కొరకు చేరుకొను ద్వారము ఎల్లప్పుడు ఇస్లాంలోనే తెరుచుకొని యుండుననే విషయము కూడ మనకు తెలియును. కాని ఇతర ధర్మములను చూసినచో వారు మానవులను పూజించువారిగా లేదా దైవుడు సర్వశక్తివంతుడు కాదని, అతనిలో ఎలాంటి అనుగ్రహపు చెలిమలు లేవని విశ్వసించే వారినే చూస్తుంటాము. అదే విధముగా ఒక వ్యక్తి ఇస్లాం గూర్చి తెలిసిన కూడ అతనిపై సత్య నిదర్శనం పూర్తి గానిచో అతడు కూడ మోక్షమును పొందును అనే పనికి మాలిన విషయాలను ప్రపంచములో ప్రచారం చేసే వారిని చూసినచో నాకు చాలా బాధ కల్గుతుంది. సత్యమును స్వీకరించనిచో, అది తెలియక జరిగినను అతను నష్టమును ఎదుర్కొనును. ఉదా॥ సుఖ వాధ్యులు గల స్త్రీలతో శారీరకంగా కలిసినచో కలిసిన వారికి కూడ సుఖ వ్యాధులు వచ్చునని ఒక వైద్యుడు తెలిపినప్పుడు, సుఖ వ్యాధి గల మహిళతో సంబంధమును కొనసాగించి నాకు ఆ వైద్యుడు తెలిపిన విషయము తెలియదు కావున నాకు సుఖ వ్యాధి ఎలా వచ్చునని ప్రగాల్బాలు పల్కినచో అతనికి సుఖ వాధ్యులు రాకుండ ఉండునా?. బాబా నానక్ గారు సత్యమే తెల్పినారు. ఓ నానక్ చెడు పనులు చేయువారికి చివరికి చెడు ఫలితమే వస్తుంది.

**(రూహాని ఖజాయిన్ సంపుటి 22, హాఖీ ఖతుల్ వహి పుట 184-188)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

తెలుసుకోదగిన విషయం ఏమనగా! విరివిగా కనువిందుచేయు ఖుర్‌ఆన్ గొప్పధనమును ప్రతి జాతిని, ప్రతి భాషను ప్రభావితం చేయు ఖుర్‌ఆన్ యొక్క బహిరంగ గొప్పధనంను చాటిచెబుతు అన్ని దేశాల ప్రజలను వారు హిందువులైనను, పారశీకులైనను, ఐరోప దేశస్థులైనను, అమెరికా వాసులైనను లేదా మరే ఇతర దేశస్థులైనను వారిని మనము దోషులుగా, నిశ్చేష్ఠులుగా, సమాధానం లేనివారిగా చేయవచ్చును. ఈ గ్రంథ భోధన సమయానుకూలంగా బహిర్గతమగును. మరియు అన్ని వేళల ఉత్పన్నమయ్యే సమస్యలను ధీటుగా ఎదుర్కోనుటకు సాయుధులైన సైనికుల వలె నిలుచును. ఒకవేళ ఖుర్‌ఆన్ షరీఫ్ తన యధార్ధాపరంగానైన, అధికార పరంగానైన ఆంక్షలు కల్గినదైనచో అది ఏనాడు అధ్భుతమైనదిగా పేర్కోనబడదు. కేవలం వాక్చాతుర్యము, అనర్గలము వలన దాని అధ్భుత స్థితిగతులు ప్రజలందరికి అనగా వారు పాతకులైనను, పాతకులు కానివారైనను అవగాహన కల్గుతుందనునది అసాధ్యం. విరివిగా కనువిందు చేయు ఖుర్‌ఆన్ యొక్క గొప్పధనం ఏమిటనగా! అది ఏ ఆంక్షలు లేని సత్యప్రధమైన సూక్ష్మభావాలను తనలో కల్గి యుండుట. ఎవరైతే ఖుర్‌ఆన్ యొక్క ఈ సత్యాన్ని గ్రహించరో వారికి ఖుర్‌ఆన్ అవగాహన లేదని అర్ధం.

**వమన్ లం యూమిన్ బిజాలికల్ ఇజాజి ఫవల్లాహి మా ఖదరల్ ఖుర్‌ఆన హక్క ఖదరిహి వమా అరఫల్లాహ హక్క మ ఆరిఫతిహి వమా వ క్కరసూల హక్క తౌకీదిహి.**

ఓ అల్లాహ్ భక్తులారా! ఖచ్చితముగా గుర్తుంచుకొనుము ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క సూక్ష్మభావాల, ప్రత్యేకతల ఘనత ఎంత గొప్పదనగా అది అన్ని సమయాలలో ఖడ్గం కన్న అధికంగా పని చేసినది. అంతేగాక ఏ సమయమైన తన నూతన పరివర్తన వలన ఏమైనా అపోహాలు, లేదా మరేవిధమైన మార్పును పొందినచో అట్టి అపవాదులన్నింటిని ఎదుర్కొను, మార్పులను నివారించు శక్తి, సామర్ధ్యాలు ఖుర్‌ఆన్‌లో కలవు. బ్రహ్మణులైన, బుద్ధులైన, ఆర్యులైన లేదా మరేతత్వ వేత్తలైన ఏ ఒక్క దైవ నిదర్శనాన్ని ఖుర్‌ఆన్‌లో ఆది నుండి లేదని నిరూపించలేరు. ఖుర్‌ఆన్ షరీఫ్ అధ్భుతాలు ఏనాడు అంతరించిపోవు. ఏ విధముగా మానవుని ఉనికిలోని అద్భుత శక్తి సామర్ధ్యములు క్రిత యుగం వరకు క్షీణించకపోవడమే గాకా నూతనంగా మరెన్నో ఉత్పన్నమగుచున్నాయి. ఈ స్థితియే ఈ పవిత్ర గ్రంధములో నెలకొనెను. తద్వారా దైవ వాక్కులు మరియు కార్యములలో అనుబంధము నిర్ధారణ అగును. మరియు నేను పైన తెల్పినట్లు ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క అసంఖ్యాక అద్భుతాలు దైవవాణి ద్వారా నాపై తెరుచుకొనుచున్నాయి. అందులోని అధిక భాగాల రూపురేఖలు ఖుర్‌ఆన్ భాష్యంలో ఎక్కడ కనిపించవు. ఉదా॥ ఆదము జననం నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమయం వరకు గడిచిన సమయమంతయు అసర్ అధ్యాయపు సంఖ్యా గణంలో చంద్ర మాసపు లెక్కల ప్రకారం గలదని నాకు తెల్పనైనది. అనగా నాలుగు వేల ఏడు వందల నలభై సంవత్సరములు. ఇప్పుడు చెప్పండి ఖుర్‌ఆన్ యొక్క ఈ ఘనతను చాటిచెప్పే ఈ సూక్ష్మ భావము ఎవరి భాష్యంలో కలదు. ఇదే విధముగా إِنَّا أَنزَلْنَاهُ فِي لَيْلَةِ الْقَدْرِ అను సూక్తిలో దీని రేయిలో పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించినందున ఇది ఒక అద్భుతమైన రాత్రి అనే అర్ధమే కాకుండ ఈ సూక్తిలోని అంతర్గత భావాన్ని కూడ అల్లాహ్ తాలా నాపై బహిర్గతము చేయడం జరిగినది. దానిని నేను ఫతహ్ ఇస్లాంలో క్షుణ్ణంగా వివరించాను. ఇప్పుడు చెప్పండి ఇంతటి ప్రాముఖ్యత గల ఖుర్‌ఆన్ యొక్క భావాలు ఎవరి భాష్యంలో గలవు. అంతేగాక మరో విషయంను కూడ గుర్తుంచుకోగలరు, అదేమనగా ఖుర్‌ఆన్ షరీఫ్ సూక్తులకు గల అర్ధంతో మరొక అర్ధం మమేకమైనచో ఆ రెండు అర్ధాలలో ఎలాంటి దోషము ఏర్పడదు. పవిత్ర ఖుర్‌ఆన్ మార్గదర్శనములో కూడ ఎలాంటి అవరోధం కలుగదు. అంతేగాక ఒక కాంతితో మరొక కాంతి మమేకమైనచో ఆ గ్రంథ ఖ్యాతి అధికంగా ప్రజ్వరిల్లుతుంది. ఎందుకనగా అవధులు లేని విప్లవాల ఈ యుగములో ఆలోచనలకు కూడ అవధులు లేకుండ పోయాయి. కావున ఈ గ్రంథమునకు నూతన కోణాన్ని అనుసరించి క్రొత్త క్రొత్త భావాలను బహిర్గతపర్చుట, వినూత్నమైన విజ్ఞానమును కనుగొనుట, నూతన నడవడికలను మరియు సరిక్రొత్త అధ్యాయాలను బహిర్గతమొనర్చుట తప్పనిసరి అయినది. నేటి ఈ కాలంలో చివరి గ్రంథముగా ప్రకటించుకొనే ఈ గ్రంథము సమయానుకూలంగా తన విజ్ఞానాన్ని బహిర్గతం చేయనిచో అది ఏనాటికి పరిపూర్ణ గ్రంథముగా నిలువలేదు. అందులోని అధిక భాగాల నామరూపాలు (పవిత్ర ఖుర్‌ఆన్) విశ్లేషణలలో ఎక్కడ కనిపించవు. నిస్సందేహముగా పవిత్ర ఖుర్‌ఆన్ అనంత జ్ఞానములు గలది. ప్రతి కాలములోని అవసరాలను అది సంపూర్ణముగా కలిగి యున్నది.

(ఇజాలె ఔహ్హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి; 3, పుట; 255-261)

**యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము**

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలు అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆం హజ్రత్ (స.అ.వ) గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించినట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త (స.అ.స) అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆం హజ్రత్ (స.అ.వ) గారి అనుచరులు ఎంతటి శ్రమ జీవులు, తృప్తి గలవారనగా కొన్ని సంధర్భాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావున జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలుగల వ్యక్తులు ముందుకు సాగినట్లయితే వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియజేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)

**122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు)**

**26, 27, 28 డిసంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

122 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిసంబర్ 2016 సోమవారము, మంగళవారము, బుధవారములను సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మూమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గదర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

*(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)*

# జుమా ప్రసంగము

చాలా పరిమిత వనరులున్నను అల్లాహ్ తాలా అనుగ్రహముల వలన ప్రపంచములోని అనేక దేశాలలో మనము ప్రతి సంవత్సరము సభలను నిర్వహించుకో కల్గుచున్నాము. కేవలం అల్లాహ్ తాలా ప్రత్యేక అనుగ్రహము వలనే మన ఏర్పాట్లు కూడ చాలా చక్కగా యుంటున్నాయి. వివిధ రంగాలలో బాధ్యతలను చేపట్టుచు ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పుటకు మన వద్ద ఆయా రంగాలలో నైపుణ్యం గలవారు లేకున్నను స్వచ్ఛంధ సేవకులు, వాలెంటర్స్, యువకులు, బాలబాలికలు, మహిళలు, వృద్ధులు సేవ చేయుటకు ముందుకు వస్తుంటారు. వారిలో నుండే అధికారులను నియమించడం జరుగుతుంది, వారినే సేవకులుగా నిర్ధారించి వారి ద్వారనే సేవలు తీసుకోవడం జరుగుతుంది.

నేటి ప్రపంచమును మనము చూసినచో ధార్మిక పాఠశాలలకు వెళ్ళే బాలలకు, యువకులకు ముస్లింలు జిహాద్ పేరున దౌర్జన్యము, తప్పుడు కార్యకలాపములలో భాగస్వాములను చేసి నిర్లక్ష్యంగా మానవుల ప్రాణాలు తీయుటకు ప్రోత్సహిస్తున్న వేళ అహ్మదియ్య జమాఅత్ బాలలు, యువకులు కేవలం జీవనోధారమైన కార్యక్రమాలను నెరవేర్చుటకు పూనుకొనుచున్నారు. ఆధ్యాత్మిక దప్పికను, ఆధ్యాత్మిక ఆకలిని తీర్చు సమావేశములను ఏర్పాటు చేసిన వేళ ప్రాపంచిక దప్పికను, ఆకలిని తీర్చుటకు కూడ బాల బాలికలు, యువతి యువకులు ముందంజలో ఉంటారు. అంతేగాకా జీవితాలను నాశనం చేసే జిహాద్‌లో గాకుండా జీవనోపాధి కల్పించే వాస్తవమైన జిహాద్‌లో పాల్గొనుచున్నారు.

కావున ప్రతి శాఖలో సేవలందించిన కార్యకర్తలకు, సేవకులకు ఆయా శాఖలతో లబ్ది పొందిన వారందరు కృతజ్ఞతలు తెలువవలెను. అదేవిధముగా సేవకులకు సేవ చేయు భాగ్యమును కల్పించినందున వారు కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకోవలెను.

సాధారణంగా నేను ప్రస్తుత పరిస్థితులపై సంభాషించుచున్నప్పుడు మరియు జమాఅత్‌ను గూర్చి ఇతరులకు పరిచయం చేస్తున్నప్పుడు, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను తెలుపుచున్నప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులతో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమనము యొక్క ముఖ్యోద్దేశముతో జోడించి ప్రజలకు తెల్పుటకు ప్రయత్నిస్తుంటాను.

పై విషయములను పాటించు అనుగ్రహము అల్లాహ్ తాలా ప్రతి అహ్మదికి అనుగ్రహించు గాక!, వారు యదార్ధ రూపంలో అల్లాహ్ తాలాను గుర్తిస్తూ, అతనితో సత్సంబంధములను ఏర్పర్చుకొను వారగుదురు గాక! (ఆమీన్)

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 14 అక్టోబర్ 2016 ( 14 ఇఖా 1395 హి.ష) తేదీన కెనడాలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

అల్లాహ్ తాలా కృపానుసారం గత వారము అహ్మదియ్య జమాఅత్ కెనాడా యొక్క వార్షిక సభ నిర్వహించడం జరిగినది. అల్లాహ్ తాలా శుభములను బహిర్గతపరుచు ఆ సభలు ముగింపునకు చేరుకున్నవి. ఈ విషయముపై మనము అల్లాహ్ తాలాకు ఎన్ని కృతజ్ఞతలు తెల్పినను అవి తక్కువే అగును. చాలా పరిమిత వనరులున్నను అల్లాహ్ తాలా అనుగ్రహముల వలన ప్రపంచములోని అనేక దేశాలలో మనము ప్రతి సంవత్సరము సభలను నిర్వహించుకో కల్గుచున్నాము. కేవలం అల్లాహ్ తాలా ప్రత్యేక అనుగ్రహము వలనే మన ఏర్పాట్లు కూడ చాలా చక్కగా ఉండును. వివిధ రంగాలలో బాధ్యతలను చేపట్టుచు ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పుటకు మన వద్ద ఆయా రంగాలలో నైపుణ్యం గలవారు లేకున్నను స్వచ్ఛంధ సేవకులు, వాలెంటర్స్, యువకులు, బాల బాలికలు, మహిళలు, వృద్ధులు సేవ చేయుటకు ముందుకు వస్తుంటారు. వారిలో నుండే అధికారులను నియమించడం జరుగుతుంది, వారినే సేవకులుగా నిర్ధారించి వారి ద్వారనే సేవలు తీసుకోవడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో ప్రాపంచిక విద్య తక్కువగా ఉన్నవారిని కూడ అధికారులుగా నియమించడం జరుగుతుంది. అలాంటి పరిస్థితిలో డాక్టర్లు, ఇంజనీర్లు, పి. హెచ్.డి చేసినవారు కూడ వారి పట్ల విధేయతలను ప్రదర్శిస్తుంటారు. ఎవరు కూడ నేను చాలా ఉన్నత చదువులు చదువుకున్న వాడినని ఆలోచించరు. ఈ విధేయత విధానం కేవలం జమాఅత్‌లోనే మనకు కనబడుతుంది. అన్ని విధాలుగా సహకారం కూడ అందిస్తుంటారు. కేవలం సహకారమే కాకుండా వినయంను కూడ ప్రదర్శిస్తుంటారు. వినయమును ప్రదర్శిస్తూనే తమకు అప్పగించిన బాధ్యతలను, సేవలను నెరవేర్చుతుంటారు. ఈ మూడు రోజులు సేవలు అందించువారి మేధస్సులో ప్రాపంచిక ఆలోచనలన్ని మాయమైనట్లే ఉండును. కేవలం సభ కార్యక్రమాలను, స్వచ్ఛమైన నిండు మనస్సుతో సేవ చేయాలనే దృక్పథమే వారిలో ఉండును. తమను తాము సేవ కొరకు అర్పించుకున్న వారందరి ఆలోచనలన్నియు ఈ విధముగానే యుండును. ఇలాంటి ఉన్నతమైన ఆలోచనలు కలగడం, నిష్కల్మశమైన మనస్సుతో ఆచరించి చూపడం, వినయంను అనుగ్రహించడం అనునవి మానవుని ఆలోచనల వలన రూపుదిద్దుకున్న కార్యములు కావు. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం వలన రూపుదిద్దుకున్న కార్యమే. ఒకవేళ అల్లాహ్ తాలా అనుగ్రహమే లేనిచో ఏ ఉత్సాహంతో యువతి యువకులు, బాల బాలికలు, స్త్రీ పురుషులు, వృద్ధులు సేవలు చేయుచున్నారో ఆ ఉత్సాహం వారిలో కల్గేది కాదు. ఈ ఉత్సాహంను కేవలం అల్లాహ్ తాలాయే ఆ సేవలకుల హృదయంలో కల్పించినాడు. తద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులకు అనాలోచితంగా, ఆశాజనక రహితముగా తమను తాము సమర్పించుకుంటు సేవలు చేయుదురు. కేవలం అల్లాహ్ తాలా ప్రీతి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవ చేయు భాగ్యమును పొందవలెననే కోరిక మాత్రమే వారిలో యుంటుంది.

కావున చదువుకున్న వారైనను నిస్వార్ధముగా సేవ చేయాలనే సంకల్పం గల వారిని అల్లాహ్ తాలా జమాఅత్‌కు అందించినందుకు ముందుగా మనము అల్లాహ్ తాలాకే కృతజ్ఞతలు తెలుపవలెను. ఒకవేళ వారిని టాయిలెట్స్ శుభ్రము చేయమని తెల్పినను నిస్సంకోచముగా ఆ పనిని చేయుటకు సిద్ధముగా ఉందురు. భోజనం తయారు చేయు పనిని అప్పగించినా, భోజనం వడ్డించు పనిని అప్పగించిన ఎలాంటి తడబాటు లేకుండా నిర్వహించుటకు సిద్ధముగా ఉందురు. సెక్యూరిటి పనులు, పార్కింగ్ పనులు, ఇలా అనేక శాఖలకు చెందిన ఎన్నో పనులను ఎలాంటి అయిష్టతను చూపకుండా ఎంతో ఉత్సాహంతో చేసి చూపుదురు. నేను ముందే తెల్పినట్లుగా నిష్కల్మశమైన హృదయంతో ఆయా బాధ్యతలను నిర్వర్తించుదురు. బాలలు కూడ ఎంతో ముచ్చటగా విధులు నిర్వహిస్తారు. సభ ప్రాంగణంలో బాలలు నిశబ్ధము వహిస్తూ త్రాగు నీరును అందిస్తున్నప్పుడు వారి సేవలకు అన్యాతిథులు మంత్ర ముగ్ధులగుదురు. ఆ బాలలో మీరు ఏ విధముగా సేవ చేయాలనే దృక్పథంను కల్పించారని ప్రశ్నిస్తుంటారు. నేటి ప్రపంచమును మనము చూసినచో ధార్మిక పాఠశాలలకు వెళ్ళే బాలలకు, యువకులకు ముస్లింలు జిహాద్ పేరున దౌర్జన్యము, తప్పుడు కార్యకలాపములలో భాగస్వాములను చేసి నిర్లక్ష్యంగా మానవుల ప్రాణాలు తీయుటకు ప్రోత్సహిస్తున్న వేళ అహ్మదియ్య జమాఅత్ బాలలు, యువకులు కేవలం జీవనోధారమైన కార్యక్రమాలను నెరవేర్చుటకు పూనుకొనుచున్నారు. ఆధ్యాత్మిక దప్పికను, ఆధ్యాత్మిక ఆకలిని తీర్చు సమావేశములను ఏర్పాటు చేసిన వేళ ప్రాపంచిక దప్పికను, ఆకలిని తీర్చుటకు కూడ బాలబాలికలు, యువతి యువకులు ముందంజలో ఉంటారు. అంతేగాకా జీవితాలను నాశనం చేసే జిహాద్‌లో గాకుండా జీవనోపాధి కల్పించే వాస్తవమైన జిహాద్‌లో పాల్గొనుచున్నారు. ఈ విషయాలను కొందరు ప్రస్తావిస్తుంటారు కూడ. చిన్న పిల్లలు చాలా సంతోషంతో, బాధ్యతతో మంచి నీరు త్రాగించడం చూసినచో వారిపై ప్రేమ కల్గుతూ ఉండును. కావున మనము అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచున్న సమయంలో ఈ సభలో

పాల్గొన్నవారు, సభ ప్రాంగణములో కూర్చోని సభ కార్యక్రమాలను శ్రద్ధగా ఆలకించేవారు ఇలా అందరు సేవకులకు కూడ కృతజ్ఞతలు తెలుపవలెను. వారిలో అనేకులు సభ ప్రారంభానికి కొన్ని రోజుల ముందు నుండే సభ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఆ తరువాత సభా ప్రాంగణమును ఖాళి చేస్తు, పరికరాలను యధాతథా స్థితికి చేర్చవలసి ఉంటుంది. వారు తమ స్వంత వ్యాపారము కొరకు ఆలోచించరు, వారికి ఆర్థిక నష్టము కల్గుతుందని భావించరు. సభలో పాల్గొనుటకు సెలవులు దొరకనందున వారు చేస్తున్న ఉద్యోగాలనే వదిలి వేసినట్లు వారిలో కొందరు నన్ను కలసినప్పుడు నాకు తెల్పిరి. వీరు తమ విశ్రాంతిని గాని, నిద్ర గురించి గాని ఏ మాత్రం ఆలోచించడం లేదు. మేము ఏ విధముగానైన సేవ చేయాలనే లక్ష్యముతో వారు పనులు చేయుచున్నారు. సాధ్యమైనంత వరకు సభ ఏర్పాట్లను అత్యున్నతంగా తీర్చిదిద్దుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ రోజులలో స్వచ్ఛందముగా సేవలందించుట కొరకు తమను తాము సమర్పించుకొని, చిన్న చిన్న పనులను కూడ ఎంతో ఉత్సాహంతో, బాధ్యతతో నెరవేర్చిన యువతి యువకులకు, స్త్రీ, పురుషులకు, బాల బాలికలకు కృతజ్ఞతలు తెల్పవలెనని సభలో పాల్గొనే వారికే తెల్పకుండా నేను కూడ స్వయంగా వారందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వాస్తవానికి ఈ కార్యము నిశబ్ద ప్రచారంనకు నాంది పలుకుచున్నది. చూడడానికి మనవారు పనులు చేయుచున్నారు, కాని ఇతరులకు వీరు ప్రచారానికి కారకులై అనేకుల మార్గ దర్శనమునకు కూడ కారకులగుదురు. బెంగాలీయుడైన ఒక అహ్మదియేతర మిత్రుడు అమెరికా నుండి బెంగాలి ఆహ్మదీయులతో కలసి వచ్చిరి. వారి పేరు షహీదుర్రహ్మాన్. వారిట్లనిరి, జీవితమంతయు ముల్లాలతో వాదనలు చేస్తూనే గడిచిపోయినది. వారు బోధించిన ఇస్లాం బోధనల వలన వారు సున్ని మస్జిద్‌ల నుండి దూరమైనారు. ఉగ్రవాద సంస్థలతో వీరికి ద్వేషం ఉండేది. వీరి శ్రీమతి చాలా పుణ్యాత్మురాలు. అహ్మదియ్య జమాఅత్ సభలకు వెళ్ళవలెనని వారి శ్రీమతియే వారిని ప్రోత్సహించిరి. సుమారు 91 మంది బెంగాలీలు అమెరికా నుండి పాల్గొనిరి. అందువలన వారు ఈ సంవత్సరము అహ్మదియ్య మిత్రులతో కలిసి సభకు విచ్చేసిరి. వారు అహ్మదీయ జమాఅత్ సభ్యుల క్రమశిక్షణను, ప్రవర్తనలను, వారిలో గల ప్రేమాభిమానాలను, గౌరవ మర్యాదలను పరిశీలించిన పిదప వారు ఇట్లనిరి. సభలో పాల్గొనడంతో నేను తిరిగి ఇస్లాంలోకి ప్రవేశించినట్లు నాకు గోచరిస్తున్నది. సభ మూడవ రోజు అధిక సంఖ్యలో అతిథులు భోజనశాలలో ఉన్నందున వీరు ఆ సమయంలో భోజనశాలలోకి ప్రవేశించుటకు ఇష్టపడక వేరొక చోట కుర్చిపై కూర్చొని యుండిరి. ఇంతలోనే ఒక వ్యక్తి వారి వద్దకు వచ్చి అన్నం మరియు మంచి నీరు వారికి అందించెను. అంతేగాకా వారు భోజనం చేసిన తరువాత ఆ భోజనం గల డబ్బాను చెత్తబుట్టలో వేయుటకు వేచి యుండెను. ఈ చర్య వారిపై ఎంతో ప్రభావంను చూపెను. ఆ తరువాత వారు సభ వాతవరణం నాపై తీవ్రమైన ప్రభావంను చూపినది. నేను త్వరగా జమాఅత్‌లో చేరుతానని వారు నాతో భేటి అయినప్పుడు తెలిపిరి. ఈ విధముగా సభల ద్వారా ప్రచారం కూడ జరుగుతుంది. ఒక సేవకుని ఉన్నత సుగుణాల కారణంగా చిన్న పాటి సేవ కూడ ఇతరుల ఆలోచనలను మార్చివేస్తుంది. ఆ సేవకునికి అతడు అహ్మదీయుడా? అహ్మదీయేతరుడా? అనే విషయం కూడ సరిగా తెలియదు. ఆ సేవకుడు ఒక ఉత్సాహంతో సేవ చేసెను. కాని ఆ సేవ ఆ అహ్మదియేతరుని ఆధ్యాత్మిక విప్లవానికి నాంది పలికినది. అదే విధముగా రాజకీయ నాయకులకు, ఈ చుట్టు ప్రక్కల నివాసం ఉండే జనులకు సాధారణంగా అహ్మదియ్య జమాఅత్ సేవలను గూర్చిన అవగాహన కలదు. వాటిని కొనియాడుతుంటారు కూడ. ఇన్ని వేల సంఖ్యలో సభ్యులు పాల్గొనడం, నిశబ్దంగా సేవకులు తమ బాధ్యతలను నిర్వర్తించడం వంటి సభా కార్యక్రమాల వాతవరణం, ప్రతి సంవత్సరం అలాంటి వారిపై కూడ ఒక క్రొత్త ప్రభావంను చూపుతుంది.

పార్లమెంట్ సభ్యులైన డిబ్‌షోల్డే అనే ఒక అతిథి ఇట్లు తెల్పిరి. ప్రతి సంవత్సరము వలే ఈ సంవత్సరము కూడ నేను సభ ఏర్పాట్లతో చాలా ప్రభావితుడినైనాను. సభ సమయాలలో సభను ప్రణాళిక బద్ధముగా విజయవంతము చేయుటకు ఎంతో మంది సేవకులు కృషి చేస్తున్నట్లుగా కనిపించును. నా అంచన ప్రకారం నేడు ఇచట సుమారుగా 25 వేల మంది ఏకమైనారని నేను భావిస్తున్నాను. ఈ కారణంగా సభను ప్రణాళిక బద్దంగా నిర్వహిస్తు విజయవంతము చేయుటలో సేవకుల పాత్ర ఎంతో అద్భుతమైనది. ఈ సేవకులు తమ సేవల ద్వారా ఇతరులపై చాలా ప్రభావంను వేయుదురు. అందువలన సేవకులందరికి మనము కృతజ్ఞతలు తెల్పవలెను. స్వచ్ఛతతో సేవలందించడంతో పాటు వారు ఒక ముభల్లిఘ్‌గా మారి జమాఅత్ సందేశమును కూడ ఇతరుల వరకు చేరవేయుటకు కారకులగుదురు. నేను ముందుగా తెల్పినట్లు సభలో పాల్గొన్న వారందరు ఈ సేవకులకు కృతజ్ఞతలు తెల్పవలెను. అల్లాహ్ తాలా ఈ సేవలకుల సేవా దృక్పథమును ఎల్లప్పుడు పూర్వం కన్న అధికంగా వృద్ధి చేయును గాక!. వారి సేవలకు ఉత్తమమైన ప్రతిఫలమును అందించును గాక!. వీరి సేవలు కేవలం సేవలుగానే కాకుండా వీరి విశ్వాసంను, నమ్మకంను మిక్కిలి పటిష్టమవుటకు కారణమగును గాక!. వారి ఆచరణలు కూడ ఇస్లాం బోధనలకు అనుగుణంగా ఉండును గాక!.

అదే విధముగా ఎం.టి.ఏ సేవకులు గలరు. కెనడా సభలో పాల్గొన్న వారు, పాల్గొనని వారు మరియు ప్రపంచములో ఉన్న అహ్మదీయులందరు కూడ వారికి కృతజ్ఞతలు తెలియజేయవలెను. చాలా మంది సేవకులు కెనడాకు చెందిన వాలెంటర్స్ మాత్రమే. కొందరు ఇక్కడ పని చేయువారు అయితే, మరి కొందరు లండన్ కేంద్రములో పని చేయువారు కూడ ఇక్కడికి వచ్చిరి. వారందరు ఎంతో కష్టపడి ఈ మూడు రోజులు సభ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారముల ద్వారా ప్రపంచమంతయు వ్యాపింపజేసారు. నేను ముందుగా తెల్పినట్లు నేను ఎప్పుడు ఎక్కడికి వెళ్ళిన కూడ లండన్ నుండి ఒక ఎం.టి.ఏ బృందం నాతో వచ్చును. ఈ సారి వారు తమతో ఒక డిష్ కూడ వెంట తెచ్చుకొనిరి. తద్వారా వారి పనులలో కూడ చాలా సౌలభ్యం లభించినది. అంతేగాకా సమయం విషయంలో మన వారు స్వతంత్రులుగా ఉండిరి. ఒకవేళ అద్దెకు తెచ్చినచో సమయపు ఒప్పందం ఉండేది. కొంచం ఆలస్యమైనచో వారికి అందుకు తగిన చార్జికూడ చెల్లించ వలసి వచ్చేది. ఒక అంచనా ప్రకారంగా ఈ కార్యక్రమాలలో ఎం.టి.ఏ వారు సుమారు 10 నుండి 15 వేల డాలర్స్ పొదుపు చేసినారు.

కావున ప్రతి శాఖలో సేవలందించిన కార్యకర్తలకు, సేవకులకు ఆయా శాఖలతో లబ్ధి పొందిన వారందరు కృతజ్ఞతలు తెలుపవలెను. అదేవిధముగా సేవకులకు సేవ చేయు భాగ్యమును కల్పించినందున వారు కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకోవలెను. అల్లాహ్ తాలా ఇట్లు తెల్పెను నీవు కృతజ్ఞతలు తెల్పినచో నేను నీ శక్తి సామార్థ్యములను ఇంకా పెంచుదును. ఇతర బహుమానాలను కూడ అనుగ్రహించుదును. అల్లాహ్ తాలా ఎప్పుడైతే **అజీదన్నకుం** అని తెల్పినప్పుడు దేనిని కూడ పరిమితం చేయడు. పైగా ఎంతో ఎక్కువగా అనుగ్రహిస్తాడు. అన్ని విధాలుగా అనుగ్రహిస్తాడు. కావున విశ్వాసులు ప్రతి మంచి విషయంలో, ప్రతి సత్కార్యములో అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపవలెను. ఎక్కడైతే బలహీనతలు కనిపించునో అక్కడ అల్లాహ్ తాలాతో అతని కరుణను, మన్నింపమని వేడుకొనలెను.

సహజంగా భారీ ఏర్పాట్లలో కొన్ని లోపాలు ఉంటాయి. అయిన కూడ అతిథులు ఆ లోపాలను ప్రక్కకు పెట్టి సహజంగా అన్ని శాఖల వారి సేవలను కొనియాడిరి. అందువలనే సేవలకులందరు ఇతర అతిథులందరికి కృతజ్ఞతలు తెలుపవలెను. ఉదా॥ కొన్ని లోపాలను ఇక్కడ ప్రస్తావించెదను. సభ ప్రారంభములో అతిథుల అంచన సరిగా వేయనందున వారు కేవలం 20 వేల అతిథులకే భోజనం తయారు చేసిరి. వాస్తవానికి ఒక రోజు ముందు వరకు నాతో కూడ ఆ శాఖవారు మేము 22 వేల మంది అతిథుల అంచనా వేస్తూన్నాము కావున 22 వేల మందికి చాలునంత భోజనమును తయారు చేయుదుమని తెల్పిరి. అందువలన రెండు వేల మంది అతిథులకు భోజనం లభించలేదు. ఆ కారణం చేత వారు క్షమాపణలు కూడ తెల్పిరి. అతిథులు సభలను వినేందుకు వచ్చినందున సభ ప్రారంభపు రోజు లేదా మరుసటి రోజు భోజనం చాలకున్న ఎలాంటి ఫిర్యాదులు చేయకుండా సహనం పాటించిరి. కొందరు ఏకంగా ఇతరుల సంస్కరణకు కూడ కారణమైనారు. ఒక మిత్రుడు నాకు ఒక లేఖ ఇలా వ్రాసెను. భోజనం కోసం అతిథులు ఒక పెద్ద వరసలో నిలుచొని యుండిరి. ముందుగా అన్నం అయిపోయినందున మరల తెస్తున్నారని తెల్పిరి. కాని ఆ తరువాత కొద్ది సమయానికే అన్నం పూర్తిగా అయిపోయినదని మరల ప్రకటణ చేసిరి. ఆ విషయంపై నేను నిర్వహకులపై కోపంను ప్రదర్శించసాగితిని. ఇంతలోనే నా ముందు నిలుచున్న వ్యక్తి అల్‌హందలిల్లాహ్ అన్నం అయిపోయినది అని పలుకసాగెను. మీరు ఇలా ఎందుకు అంటున్నారు? అని నేను వారిని ప్రశ్నించగా, నా వద్ద ఎండిపోయిన రొట్టె ముక్కలు గలవు. రండి వాటిని మనము నీళ్లలో నానబెట్టుకొని భుజించెదము. ఒకవేళ అన్నం లభించినచో మనము ఈ సాంప్రదాయమును ఆచరించక పోయేవారము కదా?, కావున నేడు ఈ సాంప్రదాయమును కూడ పూర్తి చేసెదమని సమాధానం ఇచ్చెను. దాంతో నా కోపం దూరమవడమే గాకా నేను ఎందుకు కోపగించుకున్నాని నేను నా చర్యకు సిగ్గు పడ్డాను. అంతేగాకా ఆ మిత్రుడి ప్రవర్తనతో అల్లాహ్‌తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఎంతటి గొప్ప మనస్సు వారికి అనుగ్రహించినాడని నేను చాలా ఉద్వేగమునకు లోనైయ్యాను.

కావున నిర్వహకులు కూడ ఇలాంటి ఉన్నతమైన, ఉత్తమమైన సుగుణాలను ప్రదర్శించే అతిథుల పట్ల కృతజ్ఞులుగా ఉండవలెను. ఈ సంవత్సరము నిర్వహకులు తమ లోపాలను కప్పి పుచ్చుకునుటకు బదులు వారి లోపాలను చర్చించుకొన్న విషయం బయటపడినది. కేవలం చర్చించుకోవడంతోనే సరిపోదు, ఇకపై వాటిని గుర్తించి రాబోవు జల్సా సమయంలో మెరుగైన ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నించాలి. నేను తెల్పు మరో విషయం ఏమిటనగా ఆ ప్రాంతం కేవలం 18 నుండి 19 వేల మంది లేదా ఎక్కువగా 20 వేల మందికి పూర్తిగా నిండిపోతుంది. ఒక వైపు అల్లాహ్ తాలా అనుగ్రహముతో అహ్మదియ్య జమాఅత్ ప్రతిరోజు క్రమక్రమముగా పెరుగుచున్నందున ఇంతకన్న పెద్ద ప్రాంతమును ఏర్పాటు చేయుటకు నేటి నుండి నిర్వహణాధికారులు ప్రణాళికలను సిద్ధము చేసుకోవాలి. చివరికి జమాఅత్ వ్యవస్థ అయిన ఈ విషయంను గూర్చి ఆలోచించాలి. లేదా మరల ఏదేని సంవత్సరములో మీరు నన్ను ఆహ్వానించ దల్చినచో ఆ ప్రాంతము చాలదని గుర్తుంచుకోగలరు. కావున ఈ విషయమై తప్పక చర్యలు తీసుకోవాలి.

నిర్వహకులు తమ లోపాలను స్వయంగా బయటపెట్టినప్పుడు వారి లోపాలను కూడ నేను మీ ముందు ప్రస్తావించెదను. ఎందుకనగా వారి లోపాలను గూర్చి కొందరు ముందుగానే నాకు ఫిర్యాదు కూడ చేసిరి. ఇవియే గాకా మరే లోపాలైన కనబడినచో జమాఅత్ సభ్యులు నిర్భయముగా వ్రాసి పంపించ వచ్చును. తద్వారా రాబోవు సంవత్సరము మరింత మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేయుటలో సౌకర్యం లభిస్తుంది.

అరబ్ దేశాల నుండి వచ్చిన అతిథుల భోజన ప్రామాణికం గూర్చి మొదటి ఫిర్యాదు నాకు అందినది. వారి కోసం ఏర్పాటు చేసిన వంటకాలలో కారం ఎక్కువైనది. వారికి తగినంతగా కాకుండా అధికముగా వేయడమైనది. తరువాతనైన ఆ వంటకాలను సరిచేయవచ్చును కాని అలా కూడ చేయలేకపోయారు. అంతేగాకా నేను ముందే తెల్పినట్లు భోజనం సరిపడునంత ముందుగానే వండలేకపోయారు. ఆ తరువాత పురుషుల భోజనశాలకు ఒక గంట ఆలస్యముగా భోజనం చేరుకున్నది. ఇందుకు ఒక కారణం దూరము. వంటలు వండిన ప్రాంతము నుండి అతిథులు ఉన్న ప్రాంతానికి సుమారు 30 కిలో మీటర్ల దూరం గలదు. ఆపై పురుషులకు ఆహారం చేరవేసేందుకు ఏర్పాటు చేసిన ట్రక్ పొరపాటున మహిళల ప్రాంగణంనకు వెళ్ళినది. ఏది ఏమైనప్పటికి పురుషులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవడంలో తప్పులేదు. మహిళలకు, పిల్లలకు ఆకలి బాధను కల్గించకూడదు. అదృష్టం కొలది ఆ ట్రక్ వారి వద్దకు చేరుకున్నది.

నిర్వాహకుల మరో లోపము ఏమిటనగా వంటలు వండేవారు తక్కువగా యున్నారు. అవసరానికి అనుగుణంగా వారిని ఏర్పాటు చేయడం జమాఅత్ కర్తవ్యం. మేము కేవలం సేవ చేయాలనే దృక్పథం ఉన్నవారినే తీసుకుంటాము అనే ఆలోచన నిర్వహాకులకు ఉండాలి. తమకు నచ్చిన వారిని తీసుకోకూడదు. ఈ ఆలోచన ధోరణిని కూడ మార్చుకోవాలి. సేవ చేయాలనే దృక్పథం కల్గినవారు అల్లాహ్ తాలా అనుగ్రహంతో జమాఅత్‌లో అనేకులు గలరు. జల్సా ప్రాంగణంలోని వాష్ రూంల సంఖ్య తక్కువగా ఉన్నందున చాలా సమయం వరకు ఎదురు చూడవలసిన పరిస్థితులు ఏర్పడినాయి. అందుకే అనేకులు ఈ విషయమై నాకు ఫిర్యాదు చేసిరి. ఈ విషయం నిర్వాహకుల దృష్టికి వచ్చినట్లు నాకు కూడ తెల్సినది. చాలా సమయం వరకు కేవలం అతిథులు ఎదురు చూడడమే కాకుండా వృద్ధులు, వ్యాధిగ్రస్థులు మొ॥ వారు కూడ అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నట్లుగా నాకు ఫిర్యాదులు అందినవి. నేను ఒక రోజు ముందు కూడ ఈ విషయంలో సరైన ఏర్పాట్లు చేసారా? లేదా? అని నిర్వాహకులను ప్రశ్నించడం జరిగినది. సరైన ఏర్పాట్లు చేయలేదని ఆ తరువాత నాకు తెల్పడం జరిగినది. ఏది ఏమైనను రాబోవు సంవత్సరము ఒకవేళ పటిష్టమైన ఏర్పాట్లు చేయలేనిచో చివరికి తాత్కలిక ఏర్పాట్లనైన తప్పకుండా చేయగలరు.

వంటశాలలో ఆడియో వీడియో ఏర్పాట్లు చేయలేదు. ఇది నిర్వాహకుల తప్పిదము. జల్సా వినుటకు వెళ్ళలేని వారి కోసం ఆయా ప్రాంతాలలో ఎం.టి.ఏ ప్రసారాల ఏర్పాట్లను తప్పకుండా చేయవలెను. అంతేగాకుండా పురుషుల సభా ప్రాంగణంలో చివరలో ఉన్న వారికి మాటలు స్పష్టముగా వినబడలేదు. కాని నేను ప్రసంగిస్తున్న సమయంలో స్పష్టముగానే వినిపించినట్లు చెబుతున్నారు. ఒకవేళ నాకు అందిన సమాచారం సరైనది కానిచో చివర కూర్చున్న వారు సమాధానం ఇవ్వగలరు. ఎందుకనగా నా దృష్టిలో కూడ ప్రారంభములో స్పష్టముగా వినబడలేదు. ఆ తరువాత కొందరు దానిని సరిచేయుటకు ప్రయత్నించారు.

అదే విధముగా అరబ్ దేశస్థుల కొరకు అరబి అనువాదంను ఏర్పాటు చేయడమైనది. కాని వారికి ఆ సమాచారం అందించలేదు. ఆ తరువాత నన్ను కలసిన కొందరు మేము మీ మొదటి ప్రసంగమును వినలేక పోయామని వాపోయిరి. మరుసటి రోజు వారికి అనువాద ఏర్పాట్ల గూర్చి తెలిసినది. వాస్తవానికి నిర్వాహకులు అనువాదములను గూర్చి పదే పదే ప్రకటనలు చేయించాలి, ఎక్కడెక్కడ ఏ ఏ అనువాదములు చేయబడుచున్నవో వాటిని గూర్చి ప్రవేశ ద్వారాల వద్ద మరియు బోర్డులపైన వ్రాసి పెట్టాలి.

ఇప్పుడు నేను ప్రభావితులైన కొందరి అతిథుల మనోభావాలను, వార్త పత్రికలో ప్రచురితమైన కథనాలను గూర్చి మీ ముందు ప్రస్తావించెదను. ఈ విషయాలన్ని మనలను అల్లాహ్ తాలా కృతజ్ఞతలు తెలియజేయాలని సూచించును. అల్లాహ్ తాలా ఏ విధముగా అనేకుల హృదయాలను ప్రభావితం చేయునో ఇప్పుడు మనము ఆలకించెదము. ఈ విషయంలో మనము చేయుచున్న ప్రయత్నములను చూసినచో వాస్తవానికి అవి ప్రయత్నములుగానే లెక్కించబడవు. ముందుగా నేను మన ప్రియమైన అరబ్ దేశ మిత్రుల మనోభావాలను మీ ముందు ప్రస్తావించెదను. మొదటి సారిగా వారికి ఇంతటి భారీ వార్షిక బహిరంగ సభలో పాల్గొనే అవకాశం, స్వతంత్రముగా సామూహికంగా నమాజ్ సల్పే అవకాశం లభించినది. ఎందుకనగా అక్కడ నిర్బంధము గలదు. పరిస్థితులు చక్కగా ఉన్న రోజులలో కూడ వారు స్వతంత్రముగా నమాజ్‌లు చేసుకునే అవకాశం ఉండేది కాదు. పరిస్థితులు అనుకూలించనప్పటి నుండి చాలా సంవత్సరాల నుండి వారు ఎన్నో రకాలుగా నష్టపోవుచున్నారు.

ఒక అహ్మది మిత్రుడు అహ్మద్ దర్‌వేష్ ఇట్లు తెల్పిరి. నేను పాల్గొన్న మొదటి వార్షిక బహిరంగ సభ ఇది. నేను సభలో ప్రవేశించగానే వర్తమాన ఖలీఫా గారు ఆసీనులై ఉన్న దృశ్యంను చూసి నేను ఇస్లాంలో చేరినానని భావించాను. నా జీవితంలో చాలా పెద్ద మార్పు చోటు చేసుకుంది. ఆ మార్పు ఏమిటనగా నా నమాజ్‌లలో వినయం, భక్తి, భయం మొ॥నవి అన్ని జనించాయి. సభలో పాల్గొన్న అహ్మదీయులందరిలో ఇలాంటి మార్పు తప్పకుండా రావాలి. కేవలం కొన్ని రోజుల కొరకే కాదు. జీవితాంతం ఈ మార్పు చోటు చేసుకోవాలి. మరల వారు ఇట్లు తెల్పిరి; నేను కెనడియన్ అతిథులను కూడ నా వెంట తీసుక వచ్చాను. సింప్‌సన్ అనే వ్యక్తి తన శ్రీమతితో సభలో పాల్గొనుటకు వచ్చిరి. ఈ వ్యక్తి గతంలో క్రైస్తవుడు, కాని నేడు ఇతడు నాస్తికుడుగా మారెను. సభలో పాల్గొన్న తరువాత వారు కూడ ఇట్లు తెల్పిరి, ప్రేమ, ఆప్యాయత, సోదరభావం, శాంతి, సామరస్యత గూర్చి ఇంత స్వచ్ఛమైన పలుకులను నేను నా జీవితంలో ఎప్పుడు వినలేదు. ఈ విధమైన ఇస్లాంను గూర్చి తెలుసుకోవడం వలన నాకు చాలా ఆనందం కల్గినది. అల్లాహ్ తాలా ఈ ఆనందమును అతని హృదయము తెరుచుటకు కారణమగునట్లు చేయును గాకా!.

అదే విధముగా సీరియా నుండి వచ్చిన ఒక అతిథి అబ్దుల్లాహ్ గారు ఇట్లు తెల్పిరి. ఈ సభ మూడు రోజులను నేను నా జీవితంలో ఏనాడు మరిచిపోను. ప్రపంచములోనే ఎంతో ఉత్తమమైన జమాఅత్ సభ్యులు, అహ్మదీయులు నేటి కాలంలో వేల సంఖ్యలో పటిష్ట ఏర్పాట్ల మధ్య కెనడాలో ఏకం కావడం, సభ ఏర్పాట్లు, స్వాగత తోరణాలు, ప్రతి వస్తువు ఎంతో పుష్కలంగా, తుదకు పిల్లల ఆటలను కూడ గుర్తించి ఏర్పాట్లు చేయడం చాలా అద్భుతమైన విషయం. సభ ప్రాంగణమంతయు ఆప్యాత, సోధర భావముతో నిండియున్నది. వేలాది మందిని ఆహ్వానించడం. వారి ప్రయాణ, ఆహార ఏర్పాట్లను చూడడం, వాస్తవానికి ఒక మహత్కార్యము. ఉపన్యాసములు, అనువాదములు ఎంతో శ్రేష్టముగా ఉండెను. ఒక పత్రికా బృంధము, మరొక ముస్లిం కుటుంబీకులను నేను ఆహ్వానించి యుంటిని. వారందరు సభ ఏర్పాట్లను చూసి ఆశ్చర్యపోయిరి. సభ ముగింపు కార్యక్రమములో నేను చేసిన ఉపన్యాసమును వారు ఎంతగానో ఇష్టపడిరి. తమ నాయకుని పట్ల అహ్మదీయులలో గల ప్రేమ ఆయా అతిథులను ఆశ్చర్యమునకు గురి చేసినది.

ఇలాగే అబ్దుల్ ఖాదిర్ గారు ఇట్లనిరి. ఇంత భారి స్థాయిలో సభకు ఏర్పాట్లు చేయడంను నేను ఇప్పుడే మొదటి సారిగా చూస్తున్నాను. సేవకులందరు తమ శాఖలో ఎలాంటి అల్లరి, కష్టములు సృష్టించకుండా తేనే టీగల వలే తమ పనిని తాము చేసుకుంటు వెళ్ళుచున్నారు. తనకు సేవ చేయు భాగ్యము లభించవలెనని ప్రతి ఒక్కరు ఆశిస్తున్నారు. నేను అరబ్ దేశస్థుడనని వారికి తెలియగానే వారు నాతో ఎంతో సగౌరవంగా వ్యవహరించారు.

మరొక అతిథురాలు రహీం ముస్తఫా గారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. ఇంత భారి స్థాయిలో సభ నిర్వహించినప్పటికి అందరు క్రమశిక్షణతో, భాద్యతతో నడుచుకొనుచుండిరి. అందరి ముఖాలలో వెలుగే ఆధ్యాత్మిక తేజస్సును నేను నా కన్నులారా వీక్షిస్తున్నాను. ఈ ఆధ్యాత్మిక తేజస్సు ఎల్లప్పుడు వీక్షించే భాగ్యమును అల్లాహ్ తాలా కల్గించు గాకా!. ఈ సభను విజయవంతము చేయుటకు సహకరించిన సేవకులందరికి, ఉపన్యాసకులకు, అనువాదకులకు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అల్లాహ్ తాలా కృపాను సారం మా ఆధ్యాత్మికతలో చాలా వృద్ధి కల్గినది.

అదే విధముగా సల్మా జుబూల గారు ఇట్లు తెలిపిరి, సభా ఏర్పాట్లను, కట్టుదిట్టతను పరిశీలించినచో జమాఅత్ సభ్యులందరు ఒకే శరీర భాగాలుగా, ఐక్యముగా, పరస్పరం సహకరించుకునే వారిగా ఉన్నారని తెలుస్తుంది. మేము రవాణ శాఖ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము. ఎందుకనగా వారు మమ్ముంలను సభా కార్యక్రమాలను వినుటకు మేము బస చేసిన ప్రాంతము నుండి ప్రతి రోజు సభా ప్రాంగణమునకు తీసుకొని వెళ్ళేవారు, మరల తీసుకొచ్చేవారు. సభలో వివిధ దేశాలకు చెందిన వారు, వివిధ జాతులకు చెందిన వారు, వివిధ రంగుల రూపు రేఖలు కల వారందరు కలసి మెలసి ఒకే లక్ష్యము కొరకు అనగా ప్రపంచ మంతటికి శాంతి, సామరస్యపు సందేశాన్ని చేరవేయుటకు పాటు పడడంను తిలకించాము.

మరో అతిథి హుస్సేన్ ఆబిదైన్ గారు ఇట్లు తెల్పిరి: వార్షిక సభలో నేను గడిపిన ఈ రోజులు నా జీవితంలో ఎంతో విలువైన రోజులు. నేను ఎం.టి.ఏ. ద్వారా అనేక దేశాల వార్షిక బహిరంగ సభలను వీక్షించే వాడిని. అంతేగాకా ఖలీఫా పాల్గొన్న సభలో పాల్గొను అవకాశంను నాకు ఒక్కసారైన కల్పించమని అల్లాహ్ తాలాతో దుఆ చేసే వాడిని. ఆ దుఆ ఇంత త్వరగా ఆమోదించబడుతుందని నేను ఏ మాత్రం ఊహించలేదు. అల్లాహ్ తాలా నేను చేసిన దుఆ కన్న అధికముగానే నన్ను అనుగ్రహించడం జరిగినది. నేను సభ ప్రాంగణములో సభ వేధిక ముందే కూర్చొన్నాను, ఆ స్థితిలో నేను సీరియా మరియు టర్కిలో కష్టముగా, భారముగా గడిపిన రోజులు నాకు గుర్తుకొచ్చాయి. ఆ సమయంలో నా హృదయం దైవ స్మృతిలో గడిచిపోయినది. ఆ తరువాత నేను ఆలోచించ సాగాను ఒకప్పుడు భారంతో కూడిన జీవితం, కాని నేడు ఖలీఫా ఎదురుగా కూర్చొని ఉండటం. నిజముగా ఇది అల్లాహ్ తాలా అనుగ్రహమే.

మరొక సిరియా అతిథులు ఫరాజ్ గారు ఇట్లు తెల్పిరి: నేను మొదటి సారిగా జమాఅత్ అహ్మదియ్య వార్షిక సభలో పాల్గొన్నాను. ఇన్ని వేల మందిని ఒకే చోట చూసి నేను ఆశ్చర్యమునకు గురి అయినాను. వీరిలో కేవలం కెనడాకు చెందిన వారే గాకా అనేక ఇతర దేశాల నుండి వచ్చిన వారు కూడ గలరు. వీరు ఒకే జాతి, ఒకే రంగుకు చెందిన వారు కాకుండా అనేకులతో నిండి యుండిరి. సభలో నూతన సాధనాల ఉపయోగం, అత్యుత్తమ నిర్వాహణ, అతిథులు అనేక రకాలైన ఆదేశాలను, సూచనలను తూచ తప్పక పాటించడం మొ॥నవి విశ్వాస పెంపునకు నిదర్శనము. అన్నింటి కన్న ఎక్కువగా నన్ను ఆకట్టుకున్న విషయం సభలో ఖలీఫతుల్ మసీహ్ పాల్గొనడం మరియు వారి ప్రసంగాలు వినడం. వాటితో నేను మూడు రోజులు ప్రయోజనం పొందినాను.

సిరియాలో పరిస్థితులు అనుకూలించక పోవడం వలన అక్కడి నుండి ఇక్కడికి వచ్చిన నూతన మరియు పూర్వపు అహ్మదీయులలోని కొందరి అభిప్రాయాలను నేను మీ ముందు ప్రస్తావించాను.

ఇతరులు కూడ కొందరు తమ అభిప్రాయాలను వెల్లడించిరి. వాటిని కూడ నేను ఇప్పుడు మీ ముందు ప్రస్తావించెదను. వీటి ద్వారా జమాఅత్ పరిచయం మరియు ప్రచారం అధికంగా కొనసాగును.

జర్మని కాన్సులేట్ ఇక్కడికి వచ్చిరి. నా గురించి తెల్పుచు వారు ఇట్లు తెల్పిరి. నేను నాలుగు వారాల క్రితం ఇక్కడికి వచ్చాను. జమాఅత్‌ను గూర్చి అంతగా నాకు ఏమియు తెలియదు. నేటి వరకు నేను ఇస్లాం బోధనలను గూర్చి ఇంతటి చక్కని సారవంతమైన ఉపన్యాసమును ఏనాడు వినలేదు. మీరు మంచిని పోషించాలనే దృక్పథంలో ఉన్నట్లు నేను మిమ్ములను గమనించాను. ఖలీఫా గారు శాంతి, సామరస్యములతో కూడిన న్యాయబద్ధమైన ఇస్లామీయ వాస్తవమైన బోధనలను తెల్పడం జరిగినది. వారి ప్రసంగంలోని ప్రతి అక్షరం వాస్తవమేనని అర్థమవుచున్నది. ప్రపంచ మీడియా ఇరాక్‌లోని సంఘ వ్యతిరేక శక్తులను గూర్చి, ఐ.ఎస్.ఐ.ఎస్ ను గూర్చి గంటల కొద్ది ప్రసారం చేయుటకు బదులు శాంతి దూతకు సమయం కేటాయించినచో వాస్తవమైన శాంతి ప్రపంచములో ఏనాడో నెలకొల్పబడేది. మరల ఇట్లనిరి వారి ప్రతి పదం సత్యతతో కూడియున్నది. ప్రపంచ శాంతి కొరకు వారిలో ఒక తపన గలదు. సాధ్యమైనంత వరకు నేను కూడ ఈ సందేశాన్ని ఇతరుల వరకు వ్యాపింప జేయుదును. ఈ విధముగా ముస్లిమేతరులు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహంతో మన జమాఅత్ వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

జోడి సాహెబా పార్లమెంట్ సభ్యురాలు, కెనడా వారు వారిని గుర్తుపట్టగలరు. వారు ఇట్లు తెల్పిరి: పరిస్థితులకు అనుగుణంగా మీ ఖలీఫా గారు అందరిని ప్రేమించు-ఎవ్వరిని ద్వేషించకు అనే నినాదమును ప్రపంచ వ్యాప్తముగా వ్యాపింప జేయుమని మరియు ముస్లిం, ముస్లిమేతరులు ఇరువురు ప్రేమానురాగాలతో జీవనం కొనసాగించాలనే బాధ్యతలను మీకు అప్పగించిరి. అదే విధముగా అందరు న్యాయబద్ధముగా వ్యవహరించవలెను, అలా కానిచో మూడవ ప్రపంచ యుద్ధము ప్రారంభమగునని కూడ హెచ్చరించిరి. ఇది నగ్న సత్యం. కావున ప్రజలు మరియు రాజకీయ నాయకులు ఇరువురు కలసి మెలసి ఈ బాధ్యతను నెరవేర్చినచో ప్రపంచములో శాంతి నెలకొనును. మరల ఇట్లు తెల్పిరి: ఖలీఫా గారి ఆదేశం మేరకు ముస్లింలు, ముస్లిమేతరులు ఇరువురు కలసి ఈ సందేశంను వ్యాపింప జేయవలెను. తద్వారా ఉగ్ర మూకల ఆగడాలకు , ఇస్లాం బోధనలకు ఎలాంటి సంబంధము లేదని ప్రజలందరికి తెలియును. కేవలం ఈ ఉగ్రమూకలే తమ స్వార్థం కోసం ఇతరులను అప్రతిష్ట పాలు చేస్తున్నారని కూడ ప్రజలకు తెలియాలి.

సెవంత్ డే ఎనలజిస్ట్ చర్చికి చెందిన ఒక అతిథి సభలో పాల్గొని ఇట్లనిరి. ఖలీఫతుల్ మసీహ్ గారు తమ ప్రసంగములో కేవలం శాంతి, సామరస్యములను గూర్చి వివరించడంతో నా హృదయం చాలా ఆనందములో మునిగి పోతుంది. కావున ప్రపంచీకులకు నేటి రోజున అహ్మదియ్యజమాఅత్‌ను గూర్చి అధ్యాయనం చేయవలసిన అవసరం ఎంతైన గలదు. అహ్మదియ్య జమాఅత్ చేయు సేవా కార్యక్రమాల గూర్చి అందరికి తెలియాలి. ఇస్లాంను గూర్చి ప్రపంచమునకు మీడియా పరిచయం చేసినది సరికాదు. ఇస్లాం వాస్తవ బోధనలు ఎంతో శాంతియుత మైనవి.

యు.కే సభలో పాల్గొన్న బెల్జి మేయర్ గారు కెనడా సభలో కూడ పాల్గొనిరి. వారు నాతో ఇట్లనిరి. మీరు మీ ప్రసంగంలో అంతర్జాతీయ్య విషయాలను గూర్చి కూలంకుశంగా వివరించడం నాపై చాలా ప్రభావాన్ని చూపినది. అంతేగాకా ఖలీఫతుల్ మసీహ్ కేవలం అహ్మదీయులకే గాకా ప్రపంచ ప్రజలందరికి మార్గదర్శనం చూపుతారనే విషయం కూడ నాకు ఈ సభ ద్వారా తెలిసినది. ఖలీఫతుల్ మసీహ్ తమ ప్రసంగంలో పేర్కొన్న విషయాలన్ని నేను నా జీవితంలో ఏనాడు మర్చిపోలేను.

మరొక అతిథి ఇక్కడి ప్రాంతీయ మేయర్ గారు జమాఅత్‌కు ఈ సందేశమును అందించారు. మా కోసం ఇదొక ప్రత్యేక అవకాశం, మేము కూడ మా ఆధ్యాత్మికతలో వృద్ధి చెందాలి, వారు ఏ ధర్మమునకు చెందిన వారని చూడకుండ మానవులందరితో సత్ప్రవర్తనతో మెలగాలి. మనమందరం గుర్తుంచు కోవలసిన మరో విషయం ఏమిటనగా ప్రపంచములో శాంతిని నెలకొల్పాలని మీ ఖలీఫా గారు ఆదేశించినట్లుగా అందుకు అనుగుణంగా మన నడవడికను ప్రదర్శించ వలసిన బాధ్యత మనందరిపై గలదు.

బ్రహ్మటన్ నుండి వచ్చిన ఒక అతిథి ఇట్లు తెల్పిరి: శాంతిని స్థాపించమనే సందేశం ఒక్కటే నాకు ఈ సభలో లభించినది. అదే విధముగా సభ ముగింపులో నా ప్రసంగమును ఆలకించిన ఒక అతిథి ఇట్లనిరి. ఖలీఫా గారి ప్రసంగం ఎంతో అమోఘం. ఆ ప్రసంగం గూర్చి వర్ణించుటకు నా వద్ద పదాలు లేవు. అదే విధముగా లోక్‌సభ సభ్యురాలైన యాస్మీన్ అతస్నీ అనే మహిళ అతిథురాలు ఇట్లు తెల్పిరి: ఖలీఫా గారి ప్రసంగము మరియు మహిళలకు ఇచ్చిన సందేశం ఎంతో విలువైనది. తల్లి ఒక కుటుంబమునకు పునాది వంటిదని, అదే విధముగా సమాజమంతటిని పటిష్టము చేయు శక్తి కేవలం ఒక తల్లికే ఉన్నదని తెల్పిన విషయం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నది.

మరొక మహిళ అతిథురాలు ఇట్లనిరి, నేను సభలో పాల్గొనడం ఇది తొమ్మిదవ సారి. మీ ఖలీఫా గారి ప్రసంగం వినాలనే కుతూహలం నాకు చాలా రోజుల నుండి ఉండెను. ఈ అవకాశం కొరకు చాలా రోజులుగా వేచి యున్నాను. మీలో ప్రతి ఒక్కరు పరస్పరం గౌరవ మర్యాదలతో ప్రవర్తించడంను నేను ఇక్కడ చూసాను. సభకు గల ప్రాముఖ్యత కూడ మీలోని ప్రతి ఒక్కరికి తెలుసు. రక్షణకు సంబంధించిన ఏర్పాట్లు కూడ చాలా అద్భుతముగా ఉన్నాయి. సౌండ్ సిస్టమ్ కూడ చాలా అబ్బురపరిచింది. వీడియో మానిటర్స్ కూడ చాలా అధునాతనమైనవి. అనువాదము వినుటకు ఉపయోగించే హెడ్ సెట్స్‌ను చూసి చాలా ఆనందము వేసినది. ఎందుకనగా అవి లేకున్నచో మేము జల్సాలో పాల్గొన్న లక్ష్యము పూర్తి గాకుండేది. అహ్మదియ్య జమాఅత్ యొక్క ఖలీఫా గారి ఉపన్యాసమును మేము వినేవారము కాదు. మేము మీ గౌరవ మర్యాదలకు అర్హులము కాకున్నను ఎల్లప్పుడు మీరు మాతో గౌరవంగా, ప్రేమతో, ఆప్యాయతతో మెలుగుతుంటారు. ఈ విషయమై మేము మీకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము. వేల సంఖ్యలో అహ్మదీయులను శాంతి, సామర్యసములకు ప్రతికగా చూడడంతో మేము ఎంతో ప్రభావితుల మైనాము. ఈ దృశ్యం యూరప్ మరియు అరబ్ దేశాలలో ప్రదర్శితమయ్యే ప్రవర్తనకు భిన్నంగా యున్నది. సభలో పాల్గొన్న వారందరి ఐక్యతను చూసి మాకు మనశ్శాంతి చేకూరినది.

వార్షిక సభలకు వచ్చిన అతిథులు అల్లాహ్ తాలా కృపానుసారంతో తప్పకుండా ఒక మంచి ప్రభావంను తీసుకొని వెళ్లడం జరుగుతుంది. ఇతర దేశాల నుండి కూడ అధిక సంఖ్యలో అతిథులు పాల్గొన్నారు. ఇక్కడి నుండి మంచి ప్రభావంను తీసుకొని వెళ్ళిన వారిలో ఒకరిద్దరిని గూర్చి నేను మీ ముందు వివరించాను. ప్రత్యేకంగా మన సభలలో దక్షిణ అమెరికా, మధ్య అమెరికా వారు అధిక సంఖ్యలో పాల్గొంటారు. మన జల్సాలలో పాల్గొన్న తరువాత వారిలో గల ఇస్లాం పట్ల చెడు అభిప్రాయములు దూరమవుతుంటాయి. ఆయా దేశాలలో నూతనంగా నిర్మిస్తున్న మన మిషన్ హౌజ్‌లు, నూతనంగా ఏర్పడుచున్న మన జమాఅత్‌ల నిర్వాహణలో ఇబ్బందులు గాని, ఏవేని సమస్యలు తలెత్తినప్పుడు ఇలాంటి ఉన్నత అధికారులు మన సభలలో పాల్గొనందున వారు మనకు వారి దేశాలలో సహకరం అందిస్తుంటారు, తద్వారా మన పనులు సులువుగా కొనసాగుతుంటాయి. ఎందుకనగా ఆయా దేశాలలో మన జమాఅత్‌ను, కొందరు గత కొన్ని సంవత్సరాల క్రితమే అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఒకటి రెండు సంవత్సరాల క్రితమే వారు బైఅత్ చేసినారు. నూతనంగా

**స్థిరత్వము, అవిశ్వాసులకు పోటీగా దైవ సహాకారము పొందుటకు దుఆ**

హజ్రత్ తాలూత్ (జిద్‌ఔన్) తన శత్రువు జాలూత్‌నకు పోటీగా బయలు దేరినప్పుడు వారిట్లు ప్రార్థన చేసినట్లు పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా తెలియుచున్నది. ఫలితముగా అల్లాహ్ తఆలా వారికి విజయము నొసంగగా, వారి శత్రువు ఘోర ఓటమికి గురయ్యెను.

رَبَّنَا أَفْرِغْ عَلَيْنَا صَبْرًا وَّثَبِّتْ أَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكَافِرِينَ

(అల్ బఖరహ్:251) అనగా ఓ మా పోషకుడా! మాపై సర్వ క్షమాశక్తిని వర్షించుము. యుద్ధ రంగమున మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులకు వ్యతిరేకముగా మాకు సహాయము నందించుము.

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387 9949146660

Love for All Hatred for None



# మస్రూర్ హోటల్

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

జమాఅత్‌లు ఏర్పాటు చేయబడినవి. కావున ఉన్నతాధికారులు సభలో పాల్గొనడం వలన వారి సహకారం మనకు లభిస్తుంది. సాధారణంగా వివిధ దేశాల ఉన్నతాధికారులు అధికంగా యు.కే. జల్సాలో పాల్గొంటారు. కాని కొందరు ఇక్కడికి కూడ వస్తుంటారు. కావున ఈ సభలు ఈ విధముగా కూడ మన ప్రచారమునకు మార్గములను సుమగం చేసినవిగా దోహదపడును. మొత్తానికి వార్షిక బహిరంగ సభలు మన ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహద పడినట్లు, ఇతరులకు మన జమాఅత్‌ను గూర్చిన పరిచయం చేస్తూ ఇరువురి మధ్య సత్సంబంధాలను నెలకొల్పుటకు కూడ కారణమవుతుంటాయి. తద్వారా ఇస్లాం యొక్క వాస్తవమైన బోధనలు ప్రపంచానికి తెలుస్తుంటాయి.

గత కొంత కాలంగా ముస్లిం దేశాలలో నెలకొన్న అనిశ్చితి కారణంగా ప్రపంచంలో పెను మార్పులు సంభవించాయి. ఆ మార్పులు మీడియా దృష్టినంత మన జమాఅత్ నడవడిక వైపు మళ్ళించాయి. మొదటి విషయం ఏమిటనగా అల్లాహ్ తాలా తన కృపానుసారంగా వారి దృష్టిని మన వైపు మళ్ళించాడు. ఎందుకనగా గతంలో మనము స్వయంగా వారిని ఆహ్వానించినను కూడ వారు మన వైపు శ్రద్ధ చూపలేదు. అయిన కూడ మన నవయువకులు ఎంతో ఆత్మ స్థైర్యంతో వారిని అనుసరిస్తూనే వచ్చారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు కొనసాగించారు. కెనడా మీడియా టీంలో కూడ అనేకులు మన నవ యువకులు గలరు. వారు చాలా ఆత్మవిశ్వాసంతో ప్రెస్ మరియు మీడియాతో సంప్రదింపులు జరిపారు. కెనడాలో మన నవ యువకులు ఇంత విస్తృత స్థాయిలో మీడియాతో సంప్రదింపులు కొనసాగిస్తారని నేను ఊహించలేదు. అల్లాహ్ తాలా దయ వలన మన నవ యువకులు చాలా శ్రమిస్తూ ప్రెస్ మరియు మీడియాను ఈ స్థాయికి తీసుక వచ్చారని ఇక్కడికి వచ్చాకే నాకు అర్థమైనది. ఇక్కడ అధిక సంఖ్యలో పని చేసేవారిని నేను చూసాను. ప్రెస్ ద్వారా మన నవ యువకులు చేయుచున్న ప్రయత్నము కూడ ఒక విధమైన ప్రచారం. వీరిలో చాలా ఉత్సాహం గలదు. కొందరు చాలా పెద్ద పెద్ద పత్రికల వారితో, చానల్ వారితో సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. కొన్ని చానల్స్ వారు చాలా మంచిగా సహకరిస్తున్నారు. మరి కొందరు మాకు ధార్మిక విషయాలలో ఎలాంటి ఆసక్తి లేదని విషయాన్ని దాట వేస్తుంటారు. పైగా మేము మీ వార్షిక సభలను ప్రసారం చేయలేమని తెల్పుతుంటారు. లేదా మీ ఖలీఫా వచ్చినచో మేము ఏమి చేయగలము. మేము ప్రసారాల కోసం మీ సభలకు రాలేమని తెల్పుచుంటారు. కొందరు మన యువకులు వారి ప్రవర్తన వలన ఆందోళనకు కూడ గురి అయినారు. కాని అల్లాహ్ తాలా వారి విశ్వాసాన్ని పటిష్టము చేయు దృశ్యాలను వారికి చూపెను. ఉదా॥ ఒక పత్రిక వారితో లేదా చానల్ వారితో సంప్రదింపులు జరుపగా వారు సరిగా శ్రద్ధ చూపలేదు, ఒక సిరియా దేశస్థుడు కూడ నేను ఒక పత్రిక కారుడిని తీసుక వచ్చానని తెలుపడం జరిగినది. బహుశా వీరు ఆ టీం వారే కావచ్చు. మన నవ యువకులు కూడ బహుశా ఈ పత్రిక కారులు జల్సా కార్యక్రమాలను ప్రచురించినచో అహ్మదియ్య సందేశం మరియు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను జాతికి చేర్చడం వలన ప్రయోజనం ఉండునని భావించి ఉండవచ్చును. కాని నేను ముందు తెల్పినట్లు అల్లాహ్ తాలా తన కార్యమును తానే చేసి చూపెను. ఈ చానల్ వారు బహుశ సిరియా ముస్లింల పరిస్థితులపై ఒక డాక్యుమెంటరి సిద్ధము చేయవలసి యుండెను. అందుకని వారు సిరియాకు వెళ్ళి అనుకోకుండా మన జమాఅత్ సభ్యుడినే కలిసి వివరాలు అడిగిరి. అనుకోకుండా కాదు, అల్లాహ్ తాలానే వారిని మన జమాఅత్ సభ్యుని వద్దకు తీసుకవచ్చెను. ఇది దైవ నిర్ణయము. ఆ సభ్యుడు వారితో మా జమాఅత్ వార్షిక సభలు కొనసాగుచున్నాయి. నేను ఆ సభలలో పాల్గొనుటకే వెళ్ళుచున్నాను, మీరు అక్కడికి రండి, అక్కడే మీకు అన్ని విషయాలు తెలుస్తాయి, అక్కడే మనము చర్చించుకుందాము రండని వారికి సమాధానం ఇచ్చి తమ వెంట వారిని తీసుక వచ్చిరి. ఆ విధముగా ముందుగా తిరస్కరించిన మీడియా వారు కూడ తప్పని పరిస్థితులలో ఈ సభలలో పాల్గొనుటకు రావలసి వచ్చినది. అల్లాహ్ తాలా కూడ ప్రపంచానికి ఏదో ఒక విధముగా జమాఅత్ పరిచయంను చేయదలుచుకున్నాడు. మీడియా వలన కూడ చాలా విస్తృత స్థాయిలో జమాఅత్ పరిచయం ప్రపంచమునకు తెలుస్తున్నది. ఈ కార్యములో వాలెంటర్స్‌గా సేవలు అందించే అహ్మది యువకులు గతంలో కన్న అధికంగా వినయ విధేయతలను ప్రదర్శిస్తూ తమ బాధ్యతలను నెరవేర్చుటకు ప్రయత్నించగలరు. అన్నింటికి మించి అల్లాహ్ తాలా అనుగ్రహమే మనకు ఎల్లప్పుడు సహకరించును. కావున మనము అతని అనుగ్రహమునే ఎల్లప్పుడు అన్వేషించుటకు ప్రయత్నించవలెను.

కొందరు పత్రికల వారు, రేడియో, టీ.వి చానళ్లవారు కొద్ది రోజుల క్రితం సభ మొదటి రోజు అనగా శుక్రవారం వచ్చిరి. చిన్న కాన్ఫరెన్సును కూడ ఏర్పాటు చేయబడినది. వారు ఇంటర్వ్యూ కూడ తీసుకొనిరి. వారు ఆ కార్యక్రమమునకు చాలా ప్రాముఖ్యత నిచ్చిరి. జమాఅత్‌ను గూర్చి వారికి పరిచయం చేయడమైనది. ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను కూడ వారికి సంక్షిప్తంగా తెలియజేయడమైనది. వారి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశమును అందించడం జరిగినది. సాధారణంగా నేను పరిస్థితులపై సంభాషించుచున్నప్పుడు మరియు జమాఅత్‌ను గూర్చి ఇతరులకు పరిచయం చేస్తున్నప్పుడు, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను తెలుపుచున్నప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులతో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమనము యొక్క ముఖ్యోద్దేశముతో జోడించి ప్రజలకు తెల్పుటకు ప్రయత్నిస్తుంటాను.

మొత్తానికి మీడియా వారు జల్సా కార్యక్రమాలను సాధ్యమైనంత వరకు ప్రసారం చేసారు. ఈ నివేదిక యొక్క సారాంశము ఏమనగా కెనడాకు చెందిన మూడు ప్రఖ్యాత పత్రికలు టోరాంటో స్టార్, దా గ్లోబల్ అండ్ మేల్, నేషనల్ పోస్ట్ వారు విస్తృత స్థాయిలో సభ కార్యక్రమాలను గూర్చి సవివరంగా ప్రచురించిరి. వారి అంచనా ప్రకారము సుమారు 3.9 మిలియన్ల ప్రజల వరకు అహ్మదియ్య జమాఅత్ సందేశం చేరినది. ఈ మూడు ప్రఖ్యాత పత్రికలే కాకుండా మరో మధ్య తరహాకు చెందిన 25 పత్రికల వారు కూడ ఈ కార్యక్రమాలను గూర్చి ప్రచురించిరి. వారి అంచన ప్రకారం కూడ 5 లక్షల ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరినది. ఉర్దుకు చెందిన 8, పంజాబికి చెందిన 10, స్పేయినీ, అరబి, బెంగాలి పత్రికల ద్వారా కూడ సుమారు 3 లక్షలకు పై ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరినది. కెనడాకు చెందిన అతి పెద్ద రేడియో స్టేషన్ న్యూస్ 680 ద్వారా జమాఅత్ కూడ జమాఅత్ సందేశం సుమారు 2.5 మిలియన్ ప్రజల వరకు చేరినది. ఆ రేడియోను వినే వారి సంఖ్య 2.5 మిలియన్లు. ట్విట్టర్, ఇన్‌స్టా గ్రామ్, ఫేస్‌బుక్, పెరిస్కోప్ మొ॥ సామాజిక మాధ్యమాల ద్వారా 20 లక్షల ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరి ఉంటుందని వీరు భావిస్తున్నారు. మరల సి.టి.వి, కాబుల్ టి.వి, సిటి. టి.వి, రాజర్ టి.వి, సి.బి.సి చానల్‌తో సాటు మరో 16 చానల్స్ ద్వారా జల్సా కార్యక్రమాలను ప్రసారం చేయడమైనది. ఈ ప్రసారాల ద్వారా వీరి దృష్టా 25 లక్షల ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరివుంటుంది. అదే విధముగా ఉర్దు, పంజాబి, బెంగాలి, అరబి, ఫూనైన్, మరియు ఇతర భాషలకు చెందిన టి.వి చానల్స్ కూడ జల్సా కార్యక్రమాలను ప్రసారము చేసాయి. వీటి ద్వారా కూడ సుమారు 1 లక్ష ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరి ఉంటుందని వీరు భావిస్తున్నారు. మొత్తానికి వీరి దృష్టిలో టీ.వి. చానల్ ద్వారా 6.6 మిలియన్ ప్రజల వరకు, పత్రికల ద్వారా 2.8 మిలియన్స్, రేడియో ద్వారా 3.5 మిలియన్స్, షోషల్ మీడియా ద్వారా 2.8 మిలియన్స్ ప్రజల వరకు సమాచారం చేరవేయడం జరిగినది. వీరి నివేదిక ప్రకారం మొత్తం 16 మిలియన్ ప్రజల వరకు జమాఅత్ సందేశం ఈ వార్షిక సభల ద్వారా చేరవేయడమైనది. ఒకవేళ తక్కువలో తక్కువగా అంచనా వేసుకున్న కూడ 10 మిలయన్స్ ప్రజల వరకు జమాఅత్ సందేశం అంది ఉండవచ్చును. నేను స్వయముగా ఆలకించిన, వీక్షించిన చానల్‌లో, పత్రికలలో జమాఅత్‌ను గూర్చి, వార్షిక సభలను గూర్చి, జమాఅత్ బోధనల గూర్చి చాలా చక్కగా, స్పష్టముగా వార్తలు వ్రాయడం గాని, ప్రసారం చేయడం గాని జరిగినది.

ఇది అల్లాహ్ తాలా కార్యము. కావున అతడే తన కార్యమును చక్కబెట్టు కొనుచున్నాడు. జమాఅత్ పరిచయమును వ్యాపింప జేస్తున్నాడు. కాని ఈ విషయంతో మనము సంతృప్తి చెంది నిశ్చలముగా ఉండకూడదు. మన ఆధ్యాత్మిక స్థితిని వృద్ధి చేసుకుంటు, అల్లాహ్ తాలాతో సంబంధమును పెంచుకోవలెను. అల్లాహ్ తాలా దుష్టమైనదని తెల్పిన ప్రతి విషయము నుండి దూరముండ వలెను. అల్లాహ్ తాలా ఆదేశించిన ప్రతి పనిని ఆచరించుటకు ప్రయత్నించుము. ధార్మిక సేవకు అల్లాహ్ తాలా అనుగ్రహించినచో దానిని తమ భాగ్యముగా భావించుము. పదవి దారులు, నిష్టా పరులు, సేవకులు తమ కర్తవ్యములను నిర్వర్తించుటకు కృషి చేయవలెను. సభలో వినిన విషయాలను మనము నేడు ఆచరిస్తున్నామా? లేదా? వాటిని మన జీవిత భాగములుగా చేసుకున్నామా? లేదా? అని సభలో పాల్గొన్న వారందరు ఆత్మ పరిశీలన చేసుకోగలరు. మనము సత్కార్యములను ఏ విధముగా సదా కొనసాగించగలమో, అందుకై మనము ఏ విధముగా కృషి చేయవలెనో కూడ ఒక పక్కా ప్రణాళికను కూడ రూపొందించుకోవాలి.

పై విషయములను పాటించు అనుగ్రహము అల్లాహ్ తాలా ప్రతి అహ్మదీకి అనుగ్రహించు గాకా!, వారు యదార్ధ రూపంలో అల్లాహ్ తాలాను గుర్తిస్తూ, అతనితో సత్సంబంధములను ఏర్పర్చుకొను వారగుదురు గాకా! (ఆమీన్)

❁❁❁

## ప్రత్యేక ప్రార్ధనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్. జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయుచు ఈ క్రింది దుఆ చదవగలరు.

“అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం”

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 17 NOV 2016 Issue No.37

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

# ప్రపంచ శాంతి - ఇస్లాం

**సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపన్యాసములను అనుసరించి, (3 భాగం)**

వివిధ వర్గములు, జాతుల మధ్య సంధికి, శాంతి స్థాపనకు ఇది ప్రధాన, స్వర్ణమయ నియమము. దీనికి విరుద్ధముగా నేడు శక్తివంతమైన, బలహీన జాతులు పర్సపరము విడిపోయి యున్నవి. ఉదా॥ ఐక్య రాజ్య సమితిలో కొన్ని దేశముల మధ్య విభేదము సృష్టించనైనది. సెక్యూరిటి కౌన్సిల్‌లో కొన్ని దేశములు శాశ్వత సభ్యత్వము కలిగి యుండగా కొన్ని తాత్కాలిక సభ్యత్వము కలిగి యున్నవి. ఈ విభజన అంతర్గతంగా వ్యాకులత, ఆలోచనా కలతకు కారణమైనది. ఈ విభజనను కొన్ని దేశములు నిరసించుచున్నట్లు మనము తరచు వింటూనే వుంటాము.

యూరోపియన్ పార్లమెంటులో హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఈ విషయమును స్పష్టము చేసిరి. ఆధునిక యుగంలో మనమందరము ఒకరు మరొకరిపై ఆధారపడియున్నాము. తుదకు నేడి ప్రపంచశక్తిగా ఎదిగిన యూరప్, అమెరికా కూడ ఏ రకంగాను ఇతరులతో విడిపోయి జీవించలేవు. ఆఫ్రికా దేశములు కూడ ఏ విధంగాను ఇతరులతో విడిపోయి మనుగడ సాగించలేవు. ప్రగతి సాధించలేవు. ఇదే పరిస్థితి ఆసియా లేదా ప్రపంచములోని ప్రతి ప్రాంతమునకు చెందిన దేశములది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆఫ్రీకా, యూరప్, ఆసియా లేదా ఇతర ప్రాంతమునకు చెందిన వారైనను అల్లాహ్ వారందరికి గొప్ప మేధా శక్తులు ప్రసాదించెను. మానవ జాతి సంక్షేమము కొరకు మానవులందరు తమ దైవ ప్రసాదిత శక్తులను ఉపయోగించినచో ప్రపంచము శాంతియుత స్వర్గమగును. కాని అభివృద్ధి చెందిన దేశములు తక్కువ అభివృద్ధి చెందుచున్న దేశములు లేదా వెనుకబడిన దేశములను అణగదొక్కినచో, ఆయా దేశముల మేధాశక్తులకు అభివృద్ధి చెందు అవకాశములు అందించనిచో నిస్సందేహముగా వ్యాకులత ఏర్పడును. ఈ వ్యాకులత ప్రపంచ శాంతి, రక్షణపై విజయం సాధించును.

గౌ॥ శ్రోతలారా! ప్రపంచ శాంతికి మూలమైన న్యాయము, సమానతను నియమములకతీతంగా ఇస్లాం మనకు బోధించును. ఎందుకనగా ద్వేషము, శత్రుత్వములో హద్దులు దాటిన వారితో కూడ న్యాయము, నిజాయితి తో వ్యవహరించుట అనివార్యము. ఇట్లనెను.

అనగా ఒక జాతి పట్ల మీకున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. అది ధర్మమునకు అత్యంత సమీపము.

**(అల్ మాయిదహ్:9)**

కనుక న్యాయమును స్థాపించుటకు ఇస్లాం మనకు నిర్ణయాత్మక మార్గదర్శనము చేసెను. ఎవడైనా మిమ్ములను సత్కార్యము వైపు పిలిచినచో మీరు స్వీకరిచుమని మనకు బోధించెను. ఎవడైనా మిమ్ములను దుష్ట, అసమంజస కార్యము వైపు పిలిచినచో స్వీకరించకుము. ఇస్లాం న్యాయమునకు ఏ ప్రమాణము గలదను ప్రశ్న ఇచట ఉత్పన్నమగును. ఈ విషయము గురించి అల్లాహ్ ఇట్లు నుడివెను.

అనగా ఓ విశ్వాసులారా! మీకు మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటించుము. అల్లాహ్‌కు సాక్షులుగా నుండుము. ఎవ్వరినుద్దేశించి సాక్ష్యమివ్వబడినదో వారు కలవారైనను, లేనివారైనను. వారిరువురి హితోషి అల్లాహ్. **(అన్నిసా: 136)**

ఈ నియమము ప్రకారము బలమైన దేశములు తమ హక్కుల రక్షణ ప్రయత్నములో నిరుపేద, బలహీన దేశముల హక్కులను కాలరాయకూడదు. బీద దేశములతో అన్యాయముగా కూడ ప్రవర్తించకూడదు. ధనిక, బలమైన దేశములకు నష్టము కల్గించు అవకాశములను అన్వేషించుటకు బీద దేశములు కూడ ప్రయత్నించకూడదు. ఇరు పక్షములు న్యాయముతో వ్యవహరించవలెను.

గౌ॥ పాఠకులారా! నీతి, నిజాయితి, న్యాయముతో కూడిన ఈ బోధన బోధన వరకే పరిమితము కాదు ఇస్లాం స్థాపకులు సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిరి. ఒకసారి మదీనాలో ఒక ముస్లిం, యూదుని మధ్య హజ్రత్ మూసా అలైహిస్సలాం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఎవరు గొప్ప అను విషయములో వివాదము తలెత్తెను. అప్పుడు వారిట్లు ఉపదేశించిరి. ఇటువంటి విషయములలో జగడమాడకుము. జాతీయతలో విభేదము సృష్టించుటకు నాకు మూసా అలైహిస్సలాంపై ఆధిక్యతనివ్వకుము. **(బుఖారి కితాబుత్తఫ్సీర్ - సూరతుల్ ఆరాఫ్)** ఇటులనే మరోసారి ఒక యూదుని భౌతికకాయమును తీసుకపోవుచుండెను. వారు ఆ శవమును చూసి గౌరవార్థం నిలబడిరి. దుఃఖ చిహ్నములు వారి పవిత్ర ముఖములో కనిపించుచుండెను. హుజూర్! ఇది ఒక యూదుని శవమని అనుచరులలోని ఒకడు ఆశ్చర్యముతో వేడుకొనెను. వారిట్లనిరి. అవును అతడు కూడ మానవుడే. అతనికి కూడ ప్రాణముండెను. ప్రాణము పోయేటప్పుడు తీవ్ర బాధ కలుగును.

మరోసారి ఖురైష్ వంశపు గౌ॥ స్త్రీ ఫాతిమా మఖ్జూమి దొంగతనం ఆరోపణలో బంధించి ప్రవేశపెట్టడెను. గొప్ప వంశమునకు చెందినందున ఆమె చేతులు కోసివేయకుండా మాధ్యస్థము వహించుటకు హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజియల్లాహు అన్హును హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనుచరులు పంపిరి. అల్లాహ్ హద్దులలో నీవు మాధ్యస్థము వహించుటకు వచ్చితివా అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తన అయిష్టతను హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) తో వ్యక్తపరచిరి. అనంతరం అందరి ముందు ప్రసంగించుచు ఇట్లనిరి.

> "ఓ ప్రజలారా! ఒక మంచి వ్యక్తి, ధనికుడు దొంగతనము చేసినప్పుడు క్షమించి, బీదవాడు దొంగతనము చేసినప్పుడు శిక్షించినందున మీ కంటే పూర్వపు జాతులు నాశనమైనవి. దైవ ప్రమాణముగా! (మీరు ఈ ఫాతిమా మఖ్జూమి గురించి మాట్లాడుచున్నారు) ముహమ్మద్ (సల్లం) కూతురు ఫాతిమా దొంగతనము చేసినా నేను ఆమె చేతులు కోసివేయించేవాడిని".

(బుఖారి కితాబుల్ హుదూద్ బాబ్ కరాహియతు........)

అద్భుతం! మహా అద్భుతం!! ఎంతటి గొప్ప, ఉన్నత పదములలో వారు ఇస్లాం న్యాయమును సాటిలేని విధముగా స్థాపించిరి. ఈ గొప్ప స్వర్ణమయ సిద్ధాంతమును దేశములన్నియు అవలంభించినచో ప్రస్తుత వ్యాకులత, కలతతో కూడిన పరిస్థితులు మారవచ్చును.

ప్రపంచ జాతుల మధ్య శాంతి స్థాపనకు ఇస్లాం మరో స్వర్ణమయ సిద్ధాంతమును ఇట్లు ప్రవేశపెట్టెను.

అనగా మేము వారిలోని కొన్ని వర్గములకు ప్రసాదించిన తాత్కాలిక సామాగ్రిని ఆశ్చర్యముతో కళ్ళు విప్పి చూడకుము. వాటి కొరకు దుఃఖించకుము. (అల్‌హిజ్ర్:89)

వాస్తవానికి ఏ జాతి కూడ ఇతర జాతుల ధనము, వసతులను నిరాశ, అత్యాశతో చూడకూడదు. ఏ దేశము కూడ సహాయము మాటున ఇతర దేశ వనరులను అన్యాయముగా ఆక్రమించకూడదు. యంత్ర లేదా ఇతర సహాయము పేరున ధనిక దేశముల ప్రకృతి వనరులు, సంపదను ఆక్రమించుటకు పేద దేశములు ప్రయత్నించకూడదు. పేద, నిరక్షరాస్య జాతులు, ప్రభుత్వములు తమ ప్రకృతి వనరులను ఏ విధముగా వనియోగించవలెనో నేర్చుకోవలెను. ప్రగతి చెందుచున్న దేశములకు సదా జాతులు, ప్రభుత్వములు సహాయము, సేవలందించుటకు ప్రయత్నించవలెను. కాని ఈ సేవ, జాతీయ, రాజకీయ లాభములు స్వలాభములు పొందుటకు చేయకూడదు. గత ఏడెనిమిది దశాబ్దముల నుండి నిరుపేద దేశముల సహాయము కొరకు ఐక్య రాజ్య సమితి అనేక కార్యక్రమములు, సంస్థలను నిర్వహించినది. వారు అభివృద్ధి చెందుచున్న దేశములలో ప్రకృతి వనరులను వెతుకుటకు కృషి చేసిరి. ఈ ప్రయత్నములన్ని జరిగినను అభివృద్ధి చెందుచున్న దేశములలో ఏ ఒక్క దేశము కూడ అభివృద్ధి చెందలేదు. అభివృద్ధి చెందుచున్న దేశములలో పెద్ద ఎత్తున జరుగుచున్న అవినీతి కూడ ఇందుకొక కారణమనుటలో అనుమానం లేదు. అభివృద్ధి చెందిన దేశములు తమ స్వార్థము కొరకు ఇటువంటి ప్రభుత్వముల వెంట కొనసాగుచున్నవని తెలుపుటకు మేము చింతించుచున్నాము. వ్యాపార ఒప్పందములు కూడ ఇటులనే జరుగుచున్నవి. ఫలితముగా సమాజములోని బీద, లేమితనము గల వారిలో నిరాశ, నిస్పృహ పెరుగుచున్నది. ఈ నిరాశ, నిస్పృహయే దేశములలో తిరుగుబాటు, పీడనమునకు దారి తీయును. ఇటువంటి వారు తమ నాయకులకు వ్యతిరేకంగానే కాక పశ్చిమ శక్తులకు విరుద్ధముగా కూడ నిలబడిరి. వీరు ఉగ్రవాదమును కోరువారి చేతిలోకి వెళ్ళిపోవుదురు. వీరి నిరాశ నుండి వారు పూర్తిగా లబ్ది పొందిరి. అందుకే నేడు ప్రపంచ శాంతి అదృశ్యమైనది.

**(రాబోవు సంచికలో)**




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz